VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టరు నెం. 203 A

'విశాలాంధ్ర' పత్రిక
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం ...	28.00 ...	30.00
ఆరు మాసాలు ...	14.00 ...	15.00
మూడు మాసాలు ...	7.00 ...	7.75
ఒక మాసం ...	2.40 ...	2.60

విశాలాంధ్ర

సంపుటి 12 | విజయవాడ * 11 సెప్టెంబరు 1962 * మంగళవారం | సంచిక 156

రామన్‌వెల్తు ప్రధానుల సమావేశ ప్రారంభం

లండన్, సెప్టెంబరు 10

యూరోపియన్ కామన్‌మార్కెట్టులో బ్రిటన్, చేరడమా, చేరకపోవడమా అన్న సమస్యను చర్చించి నిర్ణయించేందుకు 75 కోట్ల ప్రజల ప్రాతినిధ్యం వహించే కామన్‌వెల్తు దేశాల నాయకులు నేటి ఉదయం మధ్యలో ధరణంలో సమావేశమయ్యారు. సమావేశం పదిరోజులు జరగుతుంది.

హైదరాబాదులో మందుల ఫ్యాక్టరీ భవనాలకు శంకుస్థాపన

రు. 18 కోట్లవ్యయంతో ఆంధ్రలో రష్యా సహాయంతో నిర్మాణమవుతున్న భారీపరిశ్రమ

సోవియట్ నిస్వార్థ సహాయానికి కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ కె. సి. రెడ్డి ధన్యవాదాలు

పరిశ్రమల విషయంలో ఆంధ్రకు తీరని అన్యాయం జరుగుతున్నదని ముఖ్యమంత్రి విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, సెప్టెంబరు 9

సోవియట్ సహాయంతో హైదరాబాదులో రు. 18 కోట్ల వ్యయంతో నిర్మాణమవుతున్న మందుల ఫ్యాక్టరీ భవనాలకు నేటి ఉదయం కేంద్ర వ్యాపార పారిశ్రామిక మంత్రి శ్రీ కె. సి. రెడ్డి శంకుస్థాపన చేశారు. ఫ్యాక్టరీ సనత్‌నగర్‌లో నిర్మిస్తున్నారు. సభకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

నేడు కుంభవృష్టి కురుస్తున్నప్పటికీ ఫ్యాక్టరీ నిర్మాణ సంస్థలలో పిల్చబడ్డ భవనానికి శంకుస్థాపన జరిగింది. ఇందుకు సంబంధించిన సభ సాయంత్రం పబ్లిక్ గార్డెన్స్‌లోని జూబిలీహాలులో జరిగింది.

సభలో శ్రీ కె. సి. రెడ్డి ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"భారత దేశం ఇటీవల పరకు ముందులకై ముఖ్యంగా మిత్రమ ఔషధాలకు విదేశాలపై ఆధారపడుతూ వచ్చింది. ఇందుకై చాలా విదేశ మారకద్రవ్యం వ్యయం చేయవలసి వచ్చేది.

నేడు పరిస్థితి మారుతున్నది. మిత్రమ ఔషధ పరిశ్రమ స్థాపనకై 9 కోట్ల రూపాయలు అప్పు ఇవ్వనలసిందిగా మనం కోరగానే సోవియట్ యూనియన్‌ని స్వార్థంగా ఈ ఔషధ పరిశ్రమస్థాపనకు, పరిశ్రమ నిర్వహణకు కావలసిన సాంకేతిక నిపుణులను తయారు చేయడానికి అంగీకరించింది."

ఆంధ్రప్రదేశ్‌లో తగినన్ని పరిశ్రమలు నెలకొల్పాలని ఆంధ్ర ప్రభుత్వమూ, ప్రజలూ కోరుతున్న సంగతిని ప్రస్తావిస్తూ శ్రీ కె. సి. రెడ్డి ఇలా అన్నారు:

"పారిశ్రామికీకరణలో ప్రాంతీయ అసమానతలను తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తుంది. ప్రణాళికాసంఘం కూడ ఈ విషయాన్ని గురించి పరిశీలిస్తున్నది. భవిష్యత్తు ప్రణాళికలో ఇంకా ప్రాధాన్యం కాని పరిశ్రమల స్థాపన్నిర్ణయం చేయవలసి వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్‌కోర్కెను కేంద్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొంటుంది."

భారీ పరిశ్రమకు తోడు లఘు పరిశ్రమలుకూడా దేశ పారిశ్రామికీకరణకు చాలా తోడ్పడతవని, ఈ విషయంలో ప్రైవేటు పరిశ్రమదారులు, చొరవ తీసుకోవాలని శ్రీ కె. సి. రెడ్డి అన్నారు. ప్రైవేటు పరిశ్రమల స్థాపనకై ఇప్పటికల్ల సెప్టెంబరుపట్టే మాసానికి ఆంధ్రప్రదేశ్‌కు మంజూరు చేసిన లైసెన్సులు అక్కడ వేయి కాదు"ని అన్నారు.

నౌకా డీసిల్ ఇంజన్ ఫ్యాక్టరీ

నౌకా డీసిల్ ఇంజన్ ఫ్యాక్టరీ స్థాపనను గురించి ప్రసావిస్తూ ఈ ఫ్యాక్టరీ నలభైన్నర్ణయం జరిగివుండకపోతే దీన్ని విశాఖపట్నంలో స్థాపించేవిషయం

(మిగతా 5 వ పేజీలో)

అణ్వస్త్ర వ్యతిరేక దినోత్సవం

ఇండోరులో వెయ్యిమందితో మౌనంగా వూరేగింపు

ఇండోరు, సెప్టెంబరు 9

అణ్వస్త్ర వ్యతిరేక దినోత్సవ సందర్భంలో నేడిక్కడ ప్రధాన వీధులగుండా మౌనా వెయ్యిమంది మౌనంగా ఊరేగింపు జరిపారు.

"అణ స్థాలను నిషేధించండి" "అణ్వస్త్ర పాటవ పరీక్షలను ఆపివేయండి" అనే నినాదాలుగల అట్టలను పట్టుకొని వారు వూరేగారు.

సానిక సర్వోదయ మండలి ఆధ్వర్యాన ఈ ఊరేగింపు అనంతరం పురుమంది రంగో జరిగిన సభలో మాజీ కేంద్ర మంత్రి డా॥ బి. వి. కేస్కర్ ప్రసంగిస్తూ అణ్వస్త్రాలను వినియోగించడం వలన జరిగే ఘోరమైన నష్టాలను వివరించారు.

ఇండోరు మహారాణి ఉషా దేవి సభకు అధ్యక్షత వహించారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను వెంటనే నిషేధించాలని కోరుతూ సభలో ఒక తీర్మానం చేశారు. అణ్వస్త్రాల నిషేధాన్ని కోరుతూ ఇండోరులో పున్న వారాలు లక్షల మంది సంతకాలు పెట్టాలని నిర్ణయం తీసుకొన్నారు.

పారిశ్రామికాభివృద్ధి ఆవశ్యకత

శ్రీ కృష్ణమీనన్ ఉద్బోధ

బొంబాయి, సెప్టెంబరు 9

దేశాన్ని నేడు పీడించుతున్న నిరుద్యోగ, దారిద్ర్య సమస్యలు పరిష్కారము కావాలంటే దేశాన్ని త్వరితగతిని పారిశ్రామికరణం చేసుకోవడం ఒక్కటే మార్గమని రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ అన్నారు.

పాతు మంది భూమినూన ఆధారపడడమేకాక దేశం లోపలి అసమానత్వానికి ఒక కారణమని ఆయన అన్నారు. ప్రభుత్వం వ్యవసాయంపై జీవించుతున్న వారిలో కనీసం 15 శాతం అయినా ప్రత్యామ్నాయ జీవనోపాధిని ఎన్నుకోవడం అవసరమన్నారు.



"వస్తువుల ధరల తగ్గింపు విషయంలో ప్రభుత్వం ఏంచెయ్యాలో పారిశ్రామికదార్లు, వర్తక వర్గాలు సూచించాలి". — శ్రీ జగ్జీవన్‌రాం

చైనాపైఎగిరిన అమెరికా యు-2 గూఢచారి విమానం కూల్చివేత

అది తమదేనని కొమింటాంగ్ ముఠా ఒప్పుకోలు; అమెరికాది కాదనడానికి ఈ ప్రకటన చేసినట్లు తైవాన్ వర్గాల వ్యాఖ్య

లండన్, సెప్టెంబరు 9

తూర్పు చైనాపై ఎగురుతూర్న అమెరికా యు-2 గూఢచారి విమానాన్ని తన విమానదళం కూల్చివేసిందని చైనా నేడు ప్రకటించింది.

లిమ యు - 2 విమానమొకటి కిందటం ఇదే ప్రథమం. కూల్చివేసిన విమానం అధికారయుంగా అమెరికాకు చెందినదన్న అంశాన్ని నొక్కి చెప్పడమే కొమింటాంగ్ ముఠా ప్రకటన ఉద్దేశ్యమని తైవాన్ రాజధాని తాపేలో పరిశీలకులంటున్నారు.

1960లో అమెరికా మండి కొన్న రెండు విమానాల్లో అదొకటని కొమింటాంగ్ ముఠా ప్రభుత్వం తెలియజేసింది. "ఇలాంటి సాలోని పరిస్థితులను తెలుసుకోవేందుకై" ఆ విమానాలను తాముకొన్నట్లు కొమింటాంగ్ ప్రకటించింది.

నేటి ఉదయం చైనా విమాన దళమొకటి యు-2 గూఢచారి విమానాన్ని కూల్చివేసిందని నవచైనా వార్తాసంస్థ తెలియజేసింది. అయితే ఎలా కూల్చివేసింది, ఎక్కడ కూల్చివేసింది తెలియజేయలేదు.

చైనాపైన గూఢచారి చర్యలకై అమెరికా విమానాలను వినియోగించుతున్నట్లు కొమింటాంగ్ ముఠా అంగీకరించడం ఇదే ప్రథమం.

కూల్చివేసిన విమానం అధికారయుంగా అమెరికాకు చెందినదన్న అంశాన్ని నొక్కి చెప్పడమే కొమింటాంగ్ ముఠా ప్రకటన ఉద్దేశ్యమని తైవాన్ రాజధాని తాపేలో పరిశీలకులంటున్నారు.

యు 2 విమానాలను కొమింటాంగుకు అమెరికా సప్లయి చేసిందా, లేదా అన్న అంశంపైన వ్యాఖ్యానించడానికి వాషింగ్టన్‌లోని సైనిక, విదేశాంగ శాఖ ప్రతినిధి నిరాకరించారు. చైనాపైన అమెరికా విమానం ఎగరలేదని ఆయన అన్నారు.

ఆ తరువాత విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ కొమింటాంగ్‌కు యు - 2 విమానాలను అమ్మేందుకై లాక్‌హీడ్ విమానాలపై నీకే అమెరికా ప్రభుత్వం 1960 లో లైసెన్సు ఇచ్చింది అన్నారు.

ఇలాంటి ఒకసారి సోవియట్ యూనియన్ మీదుగూడా అమెరికా గూఢచారి యు-2 విమానం ఎగిరడం, సోవియట్ దాన్ని కూల్చివేయడం పాఠకులకు తెలిసిందే. ఇటీవల మళ్ళీ మరో యు - 2 విమానాన్ని సోవియట్ పైన ఎగిరిందడం, అందుకు సోవియట్ నిరసన తెలిపితే పొరపాటున వచ్చిందని అమెరికా బదులు చెప్పిన సంగతికూడ విదితమే.

చైనా ప్రకటనపైన వ్యాఖ్యానించిన చైనాపైన యు-2 విమానాలు అసలు ఎగరనేలేదని మొదట్లో అమెరికా అధికారులు వాదించారు.

అందువల్ల నిశితంగా జరుపుతున్నారని గూడ ఆ వర్గాలు అన్నాయి.

చాల ఎత్తులోనుండి గూఢచారి చర్యలు సాగించే ఆ విమానాలను కొన్ని సెలవులుగా వినియోగించుకొంటున్నామని కొమింటాంగ్ ప్రకటన తెలియజేసింది.

1960 లోనే అమెరికా నుండి ఆ విమానాలు తైవాన్‌కొచ్చాయని, అప్పటినుండి వాటిని వినియోగించుకొంటున్నామని ఆ ప్రకటనలో ఉంది.

విజయవాడ మునిసిపల్ చైర్మన్ ఎన్నిక

సెప్టెంబరు 22 వ తేదీన

విజయవాడ, సెప్టెంబరు 10

విజయవాడ మునిసిపల్ చైర్మన్ ఎన్నిక సెప్టెంబరు 22 వ తేదీ ఉదయం 11 గంటలకు జరుగుతుందని సబ్‌కలెక్టరు శ్రీ జూస్. వి. గిరిధారు నోటీసులు జారీచేశారు.

బందరులో వర్షాలవల్ల లక్ష రూ॥ ఆస్తి నష్టం

అనేక పేటలు జలమయం: పలుచోట్ల ఇండ్లు కూలినట్లు వార్త

బందరు, సెప్టెంబరు 10

నిన్న రాత్రి కురిసిన భారీ వర్షాల మూలంగా బందరు పట్టణమంతా జలమయమైపోయింది. బలరామన్నపేట, మల్కాపట్టణం, ముస్లాఖాన్ పేట, సుక్కాబాదు, పుల్లగిపాలెం, నిజాంపేట, పాతరామన్నపేటలలో నీరు వాల్లయిదు అడుగుల లోతున ప్రవహించింది.

తాలూకా ఆఫీసు, బస్సుస్టాండ్, ఆస్పత్రి, కంటోన్ మెంటు రోడ్డు, పబ్లిక్ మార్కెట్లు, కోర్టులు అన్నీ అయిదడుగుల లోతు నీరుతో నిండిపోయాయి. ఈ అన్ని ప్రాంతాల లోను కొన్ని ఇళ్లు కూలిపోయాయి. నష్టం లక్ష రూపాయలుంటుందని అంచనా. కృష్ణాజిల్లాకలెక్టరు జలమయమైన ప్రాంతాలన్నిటిని పరిశీలించారు. (వి. వి.)

పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి ప్రకటన

బందరు పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ మోదుమూడి శ్రీహరి ఈ సందర్భంలో ఒక ప్రకటన చేస్తూ యిలా అన్నారు:

భారీవర్షాలు పడటం మూలంగా బందరులోని పల్లపు ప్రాంతాలన్నీ నీటమునిగాయి. ఒక్కోచోట నాలుగు నుండి అయిదు అడుగుల లోతు వరకూ నీరు వుంది.

సుమారు పదిహేను వందల ఇండ్లు కూలిపోయినాయి. వందలాది కుటుంబాలు తమ యిండ్లను విడిచి, తాలూకాఫీసులోనూ, యితర చోట్లా తలదాచుకొంటున్నారు.

వర్షం మూలంగా పడిన నీరు వెళ్ళిపోవడానికి అవకాశాలు లేక, అక్కడే నిల్వవుండిపోతున్నాయి. ఇందువలన అంటువ్యాధులు వ్యాపించుతున్నాయి. రైసుమిల్లులు కూడా దెబ్బతిన్నాయి.

వరదబాధితులకు తక్షణం అవసరమైన సహాయం చేసేందుకు రాజకీయ విభేదాలతో నిమిత్తం లేకుండా అందరూ ముందుకు రావాలని అభ్యర్థిస్తున్నాను. ఆరోగ్యశాఖవారు కూడా వెంటనే కలరా అంటువ్యాధులు వ్యాపించకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని కోరుతున్నాను.

బొంబాయిలో అధిక వర్షాలు

వాయు, జలయానాలురద్దు

బొంబాయి, సెప్టెం 10

గతరాత్రి పడిన విపరీతమైన వర్షాలు వీచిన హోరుగాలి కారణాలవల్ల బొంబాయినుండి విమాన, నౌకాయానాలు నేడు రద్దు చేయబడ్డాయి.

విజయనగరంవిద్యార్థుల సమ్మె విరమణ

విజయనగరం, సెప్టెంబరు 10

విజయనగరం మహారాజా కళాశాల విద్యార్థి యూనియన్ వారు రెండు రోజులక్రితం తాము చేస్తున్న సమ్మెను మూడవరోజున విరమించారు. (వి.వి.)

కృష్ణ నీటి మట్టం

విజయవాడ, సెప్టెంబరు 10

కృష్ణనీటి మట్టం అనకటవద్ద నేడు 7 5 అడుగులు ఉంది.

అణుపరీక్షారహిత మండలంగా ఆసియా

అణ్వస్త్ర దేశాలు ప్రకటించాలని 15 మంది భారత పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 9

అణ్వస్త్రపరీక్షారహిత మండలంగా ఆసియాను ఉంచాలని భారత పార్లమెంటు సభ్యులు 15 మంది అణ్వస్త్ర దేశాలకు విజ్ఞప్తి చేశారు.

పార్లమెంటు సభ్యులు ఒక ప్రకటనలో యిలా యిలా అన్నారు:

"జాతీయ, భద్రతా, సార్వభౌమత్వ పరిరక్షణ అనే అధారంతో అణ్వస్త్రాలను తయారు చేసుకోవాలనే ఈ దేశానికి తటస్థదేశాలు అంగీకరించరు.

ఆసియా ఆఫ్రికా దేశాలు, మరికొన్ని ఇతర దేశాలూ ప్రస్తుతం యుద్ధగుండంలో చిక్కుకోకుండా వున్నప్పటికీ ప్రపంచశాంతిస్థాపనకు దోహదం చేయగలుగుతాయి. ఏరోజు ఎవరూ అణ్వాయుధాలను సప్లయి చేయడమూ, ఏదేశాని కాశంకతో అస్త్రాలుఉత్పత్తి చేసుకోవడం ఇరుగుపొరుగుదేశాల మధ్య అపనమ్మకాలకు దోహదం చేయడమే గాక, ప్రస్తుతం వుండే విభేదాలను మరింత తీవ్రతరం చేస్తాయి."

కాంగో సామరస్యానికి గిడెంగాను ఇంకా ఇల్లోనే నిర్వహించడంపట్టి పై ప్రకటన ఆందోళన వ్యక్తపరచింది. గిడేంగా భద్రతకోసం వెంటనే సమర్థవంతమైన గట్టి ఇగ్రహాలు తీసుకోకపోయినట్లయితే కాంగో మహా నాయకుడులుముంబాకువాటిల్లిన ఉపద్రవమే గిడేంగాకుకూడా వాటిల్లవచ్చునని ఆ ప్రకటన హెచ్చరించింది.

ప్రకటనపై సంతకాలు చేసిన వారిలో ఈశ్వరిందా కూడావున్నారు. శ్రీయుతులు ఎ. ఎం. తుకెక్; అనూప్ సింగ్; అప్పుడ్ అశోకా; గురుదేవసింగ్; దలీప్ సింగ్ కె. పున్నయ్య; మునిలాల్; ఎస్. పి. రెడ్డి, వశిష్ఠ; శ్రీమతి శాంత.

చౌ-ఎన్-లైకు సిహనౌక్ అభినందన

కాంబోడియా సమస్యపై

హాంకాంగ్, సెప్టెంబరు 9

కాంబోడియా పరిస్థితిపై అంతర్జాతీయ మహాసభ జరపడం అవసరమన్న కాంబోడియా అధ్యక్షుడు సిహనౌక్ ప్రభుత్వం అంగీకరించినందుకు సరోదిమ సిహనౌక్ (కాంబోడియా అధిపతి) చైనా ప్రధాని చౌ-ఎన్-లైను అభినందిస్తూ ఒక సందేశం పంపారు. కాంబోడియా ప్రతిపాదనను అంగీకరించడం ద్వారా "చైనా ప్రజాపక్షిక చిత్తశుద్ధితో" కూడుకున్న నిష్పాక్షికతకు మాకున్న విశ్వాసం మళ్ళీ బలపడింది" అని సిహనౌక్ అన్నారు.

ఆసియా తన సందేశంలో యింకా యిలా అన్నారు: కాంబోడియా ఘర్షణ తటస్థదేశం-జాతి మనిర్మాణకార్యక్రమానికి శాంతి వాతావరణంలో కృషి చేయాలన్నదే కాంబోడియా ఏకైక వాంఛ. అయితే తనపట్ల కొన్ని దేశాలు కక్షసున్నత శత్రువైఖరిని కాంబోడియా దృష్టిలోకి తీసుకోవాల్సివుంది.

"అందువల్ల, మనా శాంతిని వాంఛించే చిన్న జీవులన్నింటి పైనా పోవియట్ యూనియన్‌లు అందిస్తున్న అరమరికలు లేని సహకారం అమూల్యమైనది" అని సిహనౌక్ తన సందేశంలో శ్లాఘించారు.

హైద్రాబాద్‌లో కుంభవృష్టి : 75 వేల మంది నిరాశ్రయులు

హైదరాబాద్, సెప్టెంబరు 9

హైదరాబాద్‌లోనూ, పరిసర ప్రాంతాల్లోనూ నిన్నటినుండి ఈవేళ మధ్యాహ్నం వరకు భారీవర్షాలు కురిశాయి. ఫలితంగా నగరంలో మూసీ నదిగట్టున మురికి పేటల్లోనూ, పల్లపు ప్రాంతాల్లోనూ నివసిస్తున్న వారిలో 75 వేలమంది, తమ గుడిసెలు కూలిపోవడంవలనో, లేక నీటిలో మునిగిపోవడంవల్లనో నిరాశ్రయులయ్యారు.

వారు హైదరాబాద్ ప్రాంతాల్లో పునరావాసాలలో ఇస్తున్న కొన్ని బాగా దెబ్బతిన్నాయి.

పల్లపు ప్రాంతాలలో సురక్షిత ప్రాంతాలకు చేరుకోవడంలో పోలీసులూ, అగ్నిమాపక దళాలవారూ గత రాత్రంతా శ్రమించారు.

నిన్న మధ్యాహ్నం 4½ గంటల నుండి ఈవేళ ఉదయం 11½ గంటల లోగా హైద్రాబాద్‌లో 124 పాయింట్ 8 మిల్లిమీటర్ల వర్షం కురిసింది.

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఈ వర్షాలకు కారణం. ఈవేళ ఉదయం 8½ గంటలకల్లా ఈ వాయుగుండం ఛిద్రాపురం సమీపానికి చేరుకుంది. మరో 24 గంటల పాటు హైద్రాబాద్‌లో తరచుగా వర్షాలు, మధ్యమధ్య భారీ వర్షాలు ఉంటాయని అధికారులు తెలిపారు.

రైళ్ళు, బస్సుల రాకపోకలకు ఇబ్బంది కలిగింది. విమానాల కేమీ ఇబ్బంది కలుగలేదు. సికందరాబాద్-పుర్లి - కైజ్‌నాథ్ రైలుమార్గంలో గండ్లు పడినందున కొన్ని రైళ్ళను నిలిపివేశారు.

అదనపు భూమిశిస్తు బిల్లుపై యు.పి. మంత్రివర్గంలో విభేదాలు

బిల్లుపై పట్టుబడితే రాజీనామా ఇస్తామని ఆర్థిక, వ్యవసాయ మంత్రుల హెచ్చరిక

లక్నో, సెప్టెంబరు 9

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన అదనపు భూమిశిస్తు బిల్లుపై రాష్ట్ర మంత్రివర్గంలోనే ఏకాభిప్రాయం లేదట్టాయి ఈ తలపంపు విరమించుకొనకపోతే తాము రాజీనామా ఇస్తామని ఆర్థికమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ, వ్యవసాయమంత్రి శ్రీ చరణ్ సింగ్‌లు హెచ్చరించినట్లు కూడ తెలుస్తున్నది.

మంత్రివర్గ అత్యవసర సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. ఈ అంశంపైన ప్రణాళికా సంఘంలో చర్చించేందుకై ఆస్థాన సభ్యులతోకూడిన ప్రతినిధి వర్గాన్ని ఢిల్లీకి పంపించాలని సమావేశం నిర్ణయించినట్లుకూడ తెలుస్తున్నది. ముఖ్యమంత్రి శ్రీ సుచేతా కృపాలానీ ఏర్పాటు చేసిన ఈ ప్రతినిధివర్గంలో ఆర్థిక, వ్యవసాయ మంత్రులుకూడవున్నారు.

మూడో ప్రణాళికను అమలు జరపాలంటే అదనపు భూమిశిస్తువేయక తప్పదని ప్రణాళికా సంఘంలో వారు చెబుతారట.

ఈ తలంపును విడనాడక పోతే తాము మంత్రివర్గంలో ఉండజాలనని ముఖ్యమంత్రికి ఆర్థికమంత్రి లేఖ వ్రాశారని ఆయన సన్నిహితులు తెలియజేశారు. శాసనసభ కాంగ్రెసు పార్టీలో కూడ పలువురు సభ్యులు బిల్లును వ్యతిరేకించుతున్నారు. శాసనసభలో ఓటింగు దాకా వస్తే, పార్టీ ఆదేశాన్ని ధిక్కరించవలసి వస్తుందని వారు ముఖ్యమంత్రికి రాసినట్లు తెలుస్తున్నది.

ఈ బిల్లు రాష్ట్ర విశాల ప్రయోజనాలకు అనుగుణం కాదని మంత్రివర్గంలో ఎక్కువమంది అభిప్రాయపడ్డట్లు తెలుస్తోంది. ఈ బిల్లుకు బదులు ప్రత్యామ్నాయ మార్గాలుకూడ కొంచెము సూచించారు.

కొత్తబిల్లు ప్రకారం ఒక ఎకరం, అంతకంటే తక్కువ భూములున్న రైతు అదనపుశిస్తు చెల్లించనక్కరలేదని శ్రీ గుప్తా అన్నారు. మిగిలిపోయిన భూమిశిస్తు 50 శాతం పెంచాలనేది బిల్లు ఉద్దేశం.

రైతులపై ఇంకొంతమాత్రం భారం పడినా వాళ్ళెండ్లి విరిగిపోతుందని, అందువల్ల ఇంకా భారం వేస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేయవలసి ఉంటుందని వ్యవసాయమంత్రి అన్నారు.

విజయవాడ - బందరు బస్సుల నిల్పివేత

సంభవవృష్టి మూలంగా

బందరు, సెప్టెంబరు 9

నిన్నటినుండి కురుస్తున్న భారీవర్షాల మూలంగా బందరు విజయవాడలమధ్య ఆర్. టి. సి. బస్సులు నడపడం ఆగిపోయింది. వర్షపురేటు తగ్గుముఖం పట్టువరకు ఈ బస్సుల రాకపోకలు జరగవని తెలుస్తున్నది.

బందరులో పల్లపు ప్రాంతాలన్నీ జలమయంకాగా పంట కుటుంబాలు నిరాశ్రయులయినాయి. కంటోన్‌మెంటు రోడ్డుమీద మూడడుగుల లోతు నీరు నిల్వవుంది. అనేక దుకాణాల్లోకూడా నీళ్ళు ప్రవేశించి చాలా నష్టం సంభవించింది.

పోలీసు కాల్పులవల్ల నీటిలో మునిగిపోయి నందువల్ల అక్కడి కుటుంబాలను పాతలైను కు తరలించారు.

రైల్వేస్టేషన్, పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయినందువల్ల పాకలుకొట్టుకొని పోయాయి.

సుమారు వంద కుటుంబాలు నిరాశ్రయులయినాయి. వారిలో కొందరిని తాలూకా, కిల్టు రక్షణశిబిరాలకు చేర్చారు.

విశాలాంధ్ర

పన్నుల భారం

'మీకు ప్రణాళిక కావలెనా, పన్నులు కావలెనా' అనుకొంటె ప్రశ్న వేసి, ప్రణాళిక పట్ల ప్రజలలో వ్యతిరేకతకలిగించటం, స్వతంత్రపార్టీ పద్ధతి. ప్రణాళికా, విధానానికే వారువ్యతిరేకం కనక అదివారికి సహజమే కావచ్చు.

కాగా ప్రణాళికలను నిర్వహించవలసిన ప్రధాన బాధ్యత గల ముఖ్యమంత్రి సంజీవరెడి ఈ సమస్యను సరిగా పెట్టిధంగా చిత్రిస్తూ ప్రణాళికగోష్టిలో ప్రసంగించడమె ఆశ్చర్యకరం.

భూమిశిస్తు బిల్లుపై ఆయన మాట్లాడుతూ "ప్రజలకు ప్రణాళిక కావలెనా, పన్నులుకావలెనా అనేది నేటి సమస్య. ప్రణాళిక జయప్రదం కావాలంటే అదనపు పన్నులు తప్పవు" అని అన్నారు.

ధనికవర్గం అనేది దేశంలో లేనే లేనట్లు, ప్రణాళికా భారం అంతా ప్రజలే వహించక తప్పదన్నట్లు ముఖ్యమంత్రి ప్రసంగించటం, రాజకీయ అంధత్వానికి చిహ్నం. అంతేకాదు; ప్రణాళికా ఫలితంగా దేశంలో ఆర్థిక వ్యత్యాసాలు తగ్గకపోగా హెచ్చుతున్నవనే వాస్తవాన్ని మరుగుపరచటం కూడా అవుతుంది.

అదనపు పన్నులు విధించనే రాదని కాదు నేడు ప్రజలు కోరుతున్నది. ఆ పన్నులభారం ప్రజలపై కాక, భరించగలిగిన ధనిక వర్గాలపై మోపబడాలనేదే ప్రజా వాంఛ. ధనికవరాల పన్నులు ఎగవేతను ఖచ్చితంగా అరికట్టడం స్వదేశ సంస్థానాధీశుల రాజభరణాలను నిలుపుదల చేయటం, బ్యాంకులను జాతీయం చేయటం మొదలైన చర్యల ద్వారా, వనరులను సేకరించాలని ప్రజలుకోరుతున్నారు. ప్రణాళికల అమలుకు ప్రజలు వ్యతిరేకులు కారు. కాగా ప్రణాళికలను ఇంకా పెద్దయెత్తున అమలు జరపాలని, ప్రణాళికా ఫలితాలు ప్రజలకు దక్కేవిధంగా ఉండాలని వాంఛిస్తున్నారు.

ఈ కోర్కెలను కాంగ్రెసు ప్రభుత్వాలు పెడచెవినిబెట్టి, పేద ప్రజలపైనా, రైతాంగంపైనా విపరీతంగా పన్నుల భారం పెంచే శిస్తు హెచ్చింపు బిల్లులను ప్రవేశపెట్టాయి. భూమిశిస్తును రెట్టింపుగాను కొన్నిసందర్భాలలో అయిదు, ఆరురెట్ల వరకు పెంచే భూమిశిస్తు హెచ్చింపు బిల్లును ఆంధ్ర ప్రభుత్వం చట్టంచేసింది.

ఉత్తరప్రదేశ్, బీహార్ ప్రభుత్వాలు ఇలాంటి శిస్తు హెచ్చింపు బిల్లులనే తయారుచేశాయి.

ఈ విధానానికి వ్యతిరేకంగా దేశమంతటా తీవ్రమైన ప్రజాందోళన సాగింది. ఆంధ్రలో లక్షమందికిపైగా ప్రజలు అదనపుశిస్తు బిల్లుకు వ్యతిరేకంగా ప్రదర్శనలు చేశారు. బిల్లు చట్ట రూపాన్ని ధరించినప్పటికి, దానిని అమలు జరపకుండా నిరోధించాలని అన్ని జిల్లాలలోనూ అఖిలపక్ష సదస్సులు జరుగుతున్నాయి. సత్యాగ్రహం జరిపి, ప్రత్యక్షపోరాటం ద్వారానైనా సరే ఈ చట్టాన్ని రద్దు చేయించుకోవలెననే దృఢదీక్ష ఆంధ్ర ప్రజలలో వ్యక్తమౌతున్నది.

ఉ ప్రదేశ్, బీహారులలోనూ, మధ్య ప్రదేశ్, గుజరాత్‌లోనూ, కూడా పన్నుల భారానికి వ్యతిరేకంగా తీవ్ర ఆందోళనలు సాగాయి.

ఈ ప్రజావాణి పార్లమెంటులో సూ ప్రతి ధ్వనించింది తమ పన్నుల విధానం ఎంతటి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదో కాంగ్రెసు నాయకులు గుర్తించట్లు కూడా చేసింది కనుకనే ప్రధాని నెహ్రూ లోక్‌సభలో ప్రసంగిస్తూ, వివిధ రాష్ట్రాలలోని భూమిశిస్తు హెచ్చింపు బిలులను పరిశీలించవలసిందిగా ప్రణాళికా సంఘాన్ని కోరినట్టు ప్రకటించారు కేంద్ర ప్రభుత్వ సూచనమేరకు, బీహారుప్రభుత్వం భూమి శిస్తు హెచ్చింపు బిల్లును ఉపసంహరించుకున్నట్లు కూడా వార్త వెలువడింది

కాలువ దిగువ భూముల విషయంలోనూ, చవిటి భూముల విషయంలోనూ భూమిశిస్తు 5-6 రెట్లు పెరిగినట్లు రుజువయితే, ఆ భూములపై శిస్తు తగ్గించేందుకు ఆంధ్రప్రభుత్వం చట్టానికొక సవరణ ప్రవేశపెడుతుందని ముఖ్యమంత్రి సంజీవరెడ్డి సైతం ప్రకటించక తప్పలేదు

కాంగ్రెసు ప్రభుత్వ పన్నుల విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాపితంగా ఇటీవల జరిగిన ఆందోళన ఫలితంగా కాంగ్రెసు నాయకులలో కొంత కలవరం ఏర్పడ్డదని మాత్రం ఈ ఘటనలు విదితం చేస్తున్నాయి. ప్రజాశక్తుల కిది ఒక పాక్షిక విజయమని చెప్పవచ్చు. కాగా ఈ ప్రభుత్వ ప్రకటనను కేవలం కన్నిటికుడుపుగా మిగిలిపోకుండా ఆచరణలోకి వచ్చేట్టట్లు చేయవలసిన బాధ్యత కూడా ప్రజాఉద్యమాలపై ఉన్నది.

ఆంధ్ర ముఖ్యమంత్రి సంజీవరెడ్డి వైఖరి ఈ విషయంలో ప్రత్యేకంగా అభ్యంతరకరంగా ఉంది.

ప్రణాళిక అమలుకు, ప్రజలపై పన్నులభారం పెంచటమే తప్ప మరోమార్గమేలేనట్లు చిత్రించటం, అధిక శిస్తు బిల్లు విధింపు ఫలితంగా చిత్తూరు ఉపఎన్నికలో కాంగ్రెసుపార్టీ పొందిన ఓటమి గుణపాఠాన్ని గుర్తించ నిరాకరించటం, ఆంధ్రలో ఈ బిలు చట్టమైంది కనక, ప్రణాళికా సంఘం ఒకవేళ పునః పరిశీలన జరిపినా ఆంధ్రకు సంబంధం లేనట్టు ప్రకటించటం, ఈ వైఖరి యాపత్తూ, ఆత్మసమర్థనా పూర్వకంగా వుర్వదేతప్ప ప్రజాహృదయాన్ని గ్రహించే ధోరణిలో లేదు

శ్రేయోరాజ్యస్థాపన, సోషలిజం స్థాపన తమ లక్ష్యమని ప్రకటించుకుంటున్న కాంగ్రెసు ప్రభుత్వాలు వనరుల సేకరణకై ధనిక వరాలపై పన్నులు విధించటం సరియైనపద్ధతి అవనిచేయకపోగా ధనికవరాల పన్నుల ఎగవేతను సైతం కాంగ్రెసు ప్రభుత్వాలు అరికట్టడంలేదు. పైపెచ్చు పేదలపై పన్నులభారం హెచ్చించే విధానాలను చేపట్టుతున్నాయి.

అవసరమయిన మార్గాలలో నడుస్తున్న ఈప్రభుత్వవిధానాలను సమూలంగా ఓడించి, మార్చించాలంటే, ప్రభుత్వ పన్నులవిధానానికి వ్యతిరేకంగా ద్విగుణీకృతోత్సాహంతో ప్రజలు ఆందోళన సాగించటం, పోరాటాలకు సిద్ధపడకపటం ఒక్కటే మార్గం.

ఆంధ్రలో జాతీయ రహదార్ల అభివృద్ధి

మూడవ ప్రణాళికలో కొత్త పనులకు 105 లక్షల కేటాయింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

ద్వితీయ, తృతీయ, ప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదార్ల అభివృద్ధికి ఎంత సొమ్ము ఖర్చుపెట్టినున్నారని, కేంద్రప్రభుత్వం చేసిన కేటాయింపులు చాలవని ఆంధ్ర ప్రభుత్వం తెలిపిందా? అని శ్రీ ఈశ్వరరెడ్డి గారు సెప్టెంబరు 5వ తేదీన లోక్‌సభలో ప్రశ్నించారు.

జాతీయ రహదారుల అభివృద్ధికి ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఆంధ్ర ప్రాంతంలో రు. 357 లక్షలు ఖర్చు అయిందని, తృతీయ ప్రణాళికా కాలంలో క్రొత్తపనులకు 105 లక్షలు, రెండో ప్రణాళిక నుండి మూడవ ప్రణాళికలో కొనసాగుతున్న పనులకు 288 కిటాయించారని కేంద్రమంత్రి శ్రీ రాజబహదూర్ గారు తెలియచేశారు.

ఆంధ్ర ప్రభుత్వం మరో రు. 22 లక్షల రూపాయల విలువగల పనులు చేయడం అవసరమని సూచించినా, డబ్బుకొరతవలన వారి సూచనలు ఆమోదించడం సాధ్యంకాలేదని, అయినా పనుల అవసరాన్ని బట్టే మరికొన్ని పనులుచేపట్టే విషయం ఆలోచిస్తామని ఆయన అన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవాలు

విశాఖపట్నం, సెప్టెంబరు 10

ఈ క్రిందివోట్లు సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవాలు జరిగాయి.

గంటాడ, ప్రొద్దుటూరు బాలికోన్నత పాఠశాల, సోంపేట హైస్కూలు, శంకరంపేట హైస్కూలు, విజయనగరం ఉపాధ్యాయ సంఘం, నాగార్జున సాగర్ డాం సైట్ హైస్కూలు, కోట్లు, శ్రీ కూర్మం జూనియర్ బేసిక్ స్కూలు, ఆలేరు హైస్కూలు, కృష్ణాజిల్లా శ్రీకాకుళం హైస్కూలు, కంచికచర్ల హైస్కూలు.

రాయలసీమలో శాశ్వత క్షామ నివారణకు కేంద్రం కదలిరావాలి

కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యుల మెమొరాండం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

ఆంధ్రప్రదేశ్‌లో క్షామ పరిస్థితులు ఏర్పడ్డాయని, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో ఈ పరిస్థితి తీవ్రత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వానికి సహాయంగా శాశ్వతనివారణోపాయాలతో కేంద్ర ప్రభుత్వం క్షామ నివారణకు తక్షణం కదలి రావాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యుల ప్రతినిధివర్గ మొకటి మొన్ననే కేంద్రప్రభుత్వానికి ఒక మెమొరాండం సమర్పించారు. తృతీయ ప్రణాళికలో క్షామ నివారణకు ధనాన్ని కేటాయించకపోయినందుకు తీవ్రఅసంతృప్తిని మెమొరాండంలో వెలిబుచ్చారు.

ఈ మెమొరాండంపై ఈ క్రింది సభ్యులు సంతకాలు చేశారు:

శ్రీయుతులు జె. ఈశ్వరరెడ్డి, (క్షామ నివారణకమిటీ కన్వీనర్), డాక్టర్ కె. ఎల్. రావు, యశోదా రెడ్డి, ఉస్మాన్ అలిఖాన్, పి. లక్ష్మీదాస్, మేల్కోట్, జె. సి. నాగిరెడ్డి, వి. వినయాదేవి, కేశవరావు, రావి నారాయణరెడ్డి, కొల్లా వెంకయ్య, ఎం. వెంకటస్వామి, కె. పున్నయ్య, కాయ్యూల్, కె. ఎల్. నరసింహం, పి. కె. కుమారన్, జి. రామకృష్ణారావు, అక్బర్ అలీఖాన్, సీతాయాధీర్, పి. వెంకటసుబ్బయ్య, సి. అమృతరాజా, హెచ్. సి. హెడ్డా, ఎస్. చెన్నారెడ్డి, డాక్టర్ ఆర్. వి. నరసింహారావు.

ఆ మెమొరాండంలో ఈ క్రింది వివరాలున్నాయి;-

"ఏడాదికి సగటున 20-35 అంగుళాలమధ్య వర్షపాతంగల ప్రాంతం ఎక్కువగా వర్షాభావానికిలోనయ్యే ప్రాంతం. ఈ ప్రాంతంలో సగటు సంవత్సరాలమీద కరువేర్పడ్డం వ్యవసాయిక జనాభాకు మనడానికి సరిపోయేదిగానున్నా కావలసిన వర్షపాతంకన్నా చాలా తక్కువ వర్షం పడ్డంవల్ల పంటలకు తరచు తీవ్ర నష్టం వాటిల్లడం సర్వసామాన్యమైంది. ఇదే, నిజానికి ఈ ప్రాంతం తీవ్ర క్షామానికి గాని, అంతకన్నా కాస్త తక్కువ క్షామానికి గాని గురికావడానికి కారణం.

• "గత 100 సంవత్సరాలలో మాకు తెలిసిన అనావృష్టి పరిస్థితుల వివరాలు మీకు ఎఱకపరుస్తాం. సగటు వర్షపాతం 20-30 అంగుళాలలోపు వున్న ఈ ప్రాంతం ఎన్నిసార్లు తీవ్ర క్షామాలకు గురైనదో మీకు బోధపడుతుంది. ఈ సమయంలోనే 1837-38 లో నెరుతి సరిహద్దు రాష్ట్రాలలో, 1948-49లో రాజపుతానాలో 1876-77లో దాదాపు, దక్షిణ భారతమంతటా పెద్ద కరువు వచ్చింది.

"ఆంధ్ర ప్రదేశ్‌లో రాయలసీమ కరువు ప్రాంతాలు, ఇతర రాష్ట్రాలనికరువు ప్రాంతాలతో పోల్చితే చాల తీవ్రమైన క్షామ పరిస్థితులకు లోనైనవి.

"57 సంవత్సరాల వర్షపాత వివరాల్ని పరిశీలిస్తే అంటే 1871 నుండి 1931 సంవత్సరాల మధ్య కాలంలో వర్షపాత వివరాల్ని పరిశీలిస్తే నైరుతి రుతుపవనాలు లేకపోవడం మూలంగా 12 సంవత్సరాలు గా, ఈశాన్య రుతుపవనాలు లేక 21 సార్లు అనావృష్టి పరిస్థితులు ఏర్పడ్డాయని తేలుతుంది. అలాగే వరుసవారీ సంవత్సరాలలో కూడా ముఖ్యంగా ఈశాన్య రుతుపవనాల సమయంలో కూడా అనావృష్టి పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉదాహరణకు 1875-76 1896, 1900 1907, 1908, 1923-24 సంవత్సరాలు.

"దత్తమండలాలుగా పేరుబడ్డ బళ్ళారి, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలు తీవ్రమైన కరువుకు గురైనాయి. నీటికొరతియే ఇందుకు ప్రధాన కారణం. ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద ఏ ఇతర ప్రాంతంకన్నా కూడా ఈ జిల్లాలే ఎక్కువగా అనావృష్టి బాధలను గురవుతున్న ప్రాంతాలు. 1816-78 నాటికి కరువు ఈప్రాంతాలను తుడిచి పెట్టింది. అప్పటినుండి అనేక సంవత్సరాలు ఈ ప్రాంతాలు కష్టాభావానికి గురవుతూ వస్తున్నాయి. ప్రతి అయిదు సంవత్సరాలకు ఒకసారి అనావృష్టి ఈ జిల్లాలను సంక్రమిస్తూ వుంటుంది. 1876-78 నాటి కరువులో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. 19వ శతాబ్దంలో ఆంధ్రలోని రాయలసీమ, తెలంగాణ జిల్లాలు ఆర్థిక పరిస్థితులెలా వుండేవో ఈ క్రింది వివరాలు పరిశీలిస్తే తెలుస్తుంది.

1920 సంవత్సరం చివరి దశలో గంజాం, కర్నూలు, బళ్ళారి, అనంతపురం ప్రాంతాలలో క్షామం మరోసారి వచ్చింది తిరిగి 1921-22 సంవత్సరంలో క్షామ నివారణ పనులు ప్రారంభమైనాయి; 1924 లో మరోక్షామం వచ్చింది. 1927 లో, 1932-33 లలో క్షామబాధితుల పౌరుషార్థం రోడ్ల నిర్మాణ కార్యక్రమము ప్రారంభమైంది. 1934-35లో కరువు నివారణ పనులు ప్రారంభమైనాయి.

1937-38 లో మరోసారి కరువు వచ్చింది. ఇది చాల తీవ్రమైనదని చెప్పబడింది 1941 సంవత్సరం జూన్, జూలై, ఆగస్టుమాసం మొదట్లో 1 రోజులలో వైరుతి రుతుపవనాలు రాయలసీమ జిల్లాలోని అనేక ప్రాంతాలలో ముంగారి పంటలు నాశనమైపోయాయి. 1941 సంవత్సరం ఆళోబరు నవంబరు మాసాలలో ఈశాన్య రుతుపవనాలు లేనందున "హింగారి" పంటలు దెబ్బతిని పోయాయి. తిరిగి 1941-42 సంవత్సరంలో మరోసారి క్షామదేవత విలయతాండవ మాడింది. ఆస్వల్పా క్షామ నివారణ పనులు అవసరమైనాయి.

1942 సంవత్సరంలో ఇన్నాపురం, సోంపేట, చీరాల తాలూకాలలో కరువు నివారణ పనులు ప్రారంభింపబడ్డాయి. ఆ తరువాత మరికొన్ని పనులు శ్రీకాకుళం డివిజన్‌లో ప్రారంభమైనాయి. 1944 జనవరిలో మరో ప్రత్యేక డివిజన్ ఏర్పడింది. ఈ విధంగా 1942 నుండి 1946 వరకూ కరువు పనులు నిరంతరంగా సాగుతూనే వున్నాయి. తిరిగి 1951-52లో కరువు వచ్చింది. 1955-56 లో దాదాపు కరువుపరిస్థితులు ఏర్పడ్డాయి. 1960 లో కూడా అంతే. రాయలసీమలో 1951-52 లో వచ్చిన కరువు చాల తీవ్రమయినది. దీని ఫలితంగా ఈ జిల్లాలనుండి అనేక వందల కుటుంబాలు ఇతర ప్రాంతాలకు వలసపోయాయి. ఈ పరిస్థితి ప్రధాని నెహ్రూకు తెలిసి ఆయన రాయలసీమ ప్రాంతాన్ని సందర్శించవలసి వచ్చింది కూడా. పరిస్థితిని పరిశీలించి, శాశ్వత నివారణోపాయాల్ని సూచించండంటూ శ్రీ నెహ్రూ భట్టాచార్య కమిటీ నొకదాన్ని ఏర్పర్చారు. ఈ విధంగా ఈ శతాబ్దంలోనే 54 సంవత్సరాలలో 13-14 సార్లు కరువు వచ్చింది. అంటే సగటున ప్రతివాట్లు సంవత్సరాలకు ఒకసారి కరువు వస్తోందన్నమాట.

"పైన తెల్పిన వివరాల్ని బట్టి ఈ ప్రాంతం తరచు క్షామాలకు గురవుతున్నందున ఆ ప్రాంత ప్రజలు నిజమైన దుర్భర దారిద్ర్యానికి గురవుతున్నారని, పెద్దపెట్టున వలసపోతున్నారని తెలుస్తుంది. ఈ సంవత్సరం కూడా అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలలో చిత్తూరు జిల్లాలో కొన్ని ప్రాంతాలలోనూ అనావృష్టిపరిస్థితులు ఏర్పడినాయి. ఇంతవరకు ముంగారి పంటలు వేయనేలేదు. అనంతపురం జిల్లాలో గత మూడుసంవత్సరాలుగా వరుసగా వర్షాలు లేకుండా పోయాయి.

తృతీయ ప్రణాళికలో కరువు నివారణయత్నంలేదు

"ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలలో 8, కోట్ల రూపాయల వరకూ క్షామ నివారణ నిమిత్తం కేటాయింపున్నా తృతీయ ప్రణాళికలో ఇందుకు చిల్లిగవ్వకూడా కేటాయించకపోవడం చాల విచారకరమైన విషయం. క్షామ నివారణ అనేది అనేక లక్షల మంది ప్రాణాలకు సంబంధించిన బ్రతుకుతెరువు సమస్య. అందువల్ల కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు లేకుండా శాశ్వత నివారణ చర్యలు చేపట్టడం ఏ రాష్ట్ర ప్రభుత్వానికీ సాధ్యమైనపని. కాబట్టి క్షామ బాధిత ప్రాంతాల ప్రజలకు శాశ్వత నివారణ చర్యలు అమలు జరిపేందుకు గాను తగినంత ధనాన్ని కేంద్రప్రభుత్వం అందజేయాలని కోరుతున్నాం.

"దేశంలోఎల్లా ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ అనావృష్టి బాధిత ప్రాంతం వున్నందునా, జనాభా ఎక్కువగా వున్నందునా రాష్ట్ర ప్రభుత్వానికి సహాయపడ్డం కేంద్రప్రభుత్వ బాధ్యతగా వుండాలి. క్షామ నివారణకు నిర్ణయించుకున్న ఆంధ్ర ప్రభుత్వం రు. 8.71 కోట్లు ఖర్చుకాగల ఒక ప్రయోగ పథకాన్ని రూపొందించింది. ఈ పథకాన్ని ఆమోదముద్రతో కేంద్రప్రభుత్వానికి పంపింది. మొత్తంమీద కేంద్రం ఈ పథకాన్ని ఆమోదించినట్లు మాకు తెలిసింది. కాని స్వల్ప మార్పులతోనే మని కేంద్రం ఈ పథకాన్ని తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించింది. కేంద్రం సూచించిన స్వల్పమార్పులతో తిరిగి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఆ పథకాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపుతుంది. అందువల్ల ప్రాణాపాయ మొస్తాలుండి అవసరమైన ప్రయత్నాలన్నీ వెంటనే కేంద్రం అందివ్వవలసిందిగా మేము కోరుతున్నాం.

సంక్షేమ రాజ్యంలో కళంకం

"సంక్షేమ రాజ్యంలో కరువు ప్రాంతాలనేవి ఒక కళంకం. దురదృష్టవశాత్తు ఈ ప్రాంతం ఈ బాధ పదేపదే వస్తోంది. ఈ రాయలసీమ ప్రాంతాలు కరువు బాధిత ప్రాంతాలే గాక, ఆర్థికంగా వెనుకబడిన, అభివృద్ధికి రాని ప్రాంతాలు, అందువల్ల ఏర్పడ్డ లోటుతో నుండేదానా ఈ ప్రాంతం పట్ల కేంద్ర ప్రభుత్వమూ, ప్రణాళికా సంఘమూ శ్రద్ధతో వ్యవహరించడం సమంజసంగా వుంటుంది. ఎట్టి పరిస్థితులలోనైనా సరే ప్రణాళికా సంఘంగాని, కేంద్ర ప్రభుత్వంగాని ఈప్రాంతాల బాగోగుల విషయం ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వానిదే గాని తమది గాదని భావించరాదు. రాష్ట్ర ప్రభుత్వం వద్దనున్న పరిమిత వనరులనుగూర్చి మీకు మరోసారి మేము నొక్కి చెప్పాల్సిన అవసరం లేదు. అలాగే ఈ ప్రాంతం మొత్తం అభివృద్ధిని గూర్చి నామమాత్రపు బ్రతుకుతెరువుగాని, శతాబ్దాలుగా దుర్భర దారిద్ర్యానికి లోనైనై, ప్రకృతిమాత కరుణ లభించని లక్షలాది ప్రజల ఆర్థికాభివృద్ధి గూర్చి నామమాత్రపు బ్రతుకుతెరువుగాని, రాష్ట్ర ప్రభుత్వం తన ఒక్కదానిపైనే మోపుకునే స్థితిలో లేదన్న విషయాన్ని కూడా నొక్కి చెప్పాల్సిన అవసరం లేదు."

బ్రిటన్‌ను నమ్మమని మాక్మిలన్ విజ్ఞప్తి

కామన్వెల్తు ప్రధానులకు చేస్తారట

లండన్, సెప్టెంబరు 9

ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ చేరే విషయమై భయాందోళనలు వలదని, "బ్రిటన్‌ను నమ్మండి" అంటూ బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ కామన్వెల్తు ప్రధానులకు విజ్ఞప్తి చేయగలరని భావిస్తున్నారు. కామన్వెల్తు సభ రేపు ఇక్కడ ప్రారంభం కానున్నది.

సభలో 16 స్వాతంత్ర దేశాల నాయకులు, ఎంతో కొంత స్వయం పరిపాలనాధికారం కలిగిన 9 వలసల ప్రతినిధులు పాల్గొంటున్నారు. బ్రిటన్, జర్మన్ మార్కెట్‌లో చేరడంవలన కామన్వెల్తు దేశాల వ్యాపారానికి కలిగే నష్టాలు, రాజకీయ ప్రభావాలు ప్రధానంగా చర్చకు వస్తాయి. చర్చలు రెండు వారాలు సాగుతాయి.

యూరోపులో బ్రిటన్ కలయికవల్ల భవిష్యత్తులో కామన్వెల్తు దేశాలకు లాభకరమేనని కామన్వెల్త్ ప్రధానులకు ఒప్పించగలనని మాక్మిలన్ విశ్వాసంతో ఉన్నారట. ఈ విషయంలో మాక్మిలన్‌కు మధ్య ఆఫ్రికా సమాఖ్య ప్రధానిసర్ రాయ్ వెలస్కీ గట్టిగా సమర్థించగలరని తెలుస్తున్నది. ఉమ్మడిమార్కెట్‌లోఅమరుకుబంధుత్వ సభ్యత్వంఇస్తే సీకరించగలమని వెలస్కీ ప్రకటించి ఉన్నారు అనుబంధ సభ్యత్వం ప్రతిపత్తి ఇతర ఆఫ్రికా, ఆసియాదేశాలతో ఎంత మాత్రము సమ్మతం కాదు.

ఉమ్మడి మార్కెట్‌ను చేరడానికి బ్రిటన్ ఇంతవరకు సంపాదించిన మినహాయింపులు సంతృప్తికరంగాలేవని, మరో కామన్వెల్తు, సభ్య కిరీటానికి బ్రిటన్ మార్కెట్‌లో చేరరాదని కామన్వెల్తు దేశాలలోని లేబరుపార్టీల నాయకులు చేసిన ప్రకటన ఇక్కడ దిగ్భ్రాంతి కలిగించింది. ఈ ప్రకటనపై బ్రిటిష్ ప్రతిపక్షనాయకుడు హగ్ గెట్‌స్కేల్, న్యూజిలాండ్ లేబర్ నాయకుడు మాజీ ప్రధాని వాల్టర్ నాష్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, పశ్చిమ ఇండియా దీవుల లేబర్ పార్టీల నాయకులు, టాంగనీకా, ఉగాండా ప్రధాన మంత్రులు దీనిపై సంతకాలు చేశారు.

ఈలేబర్ పార్టీలన్నీ భవిష్యత్తులో ప్రభుత్వాలు నిర్మించగలిగే సామర్థ్యం కలిగి వున్నాయి కనుక వాటి అభిప్రాయానికి కామన్వెల్తు సభ విలువ ఇస్తవసి ఉంటుందని రాజకీయ వర్గాలు అన్నాయి.

ప్రొద్దుటూరు తాలూకాలో కలరా

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 8

కడపజిల్లా ప్రొద్దుటూరు తాలూకాలో కలరా వున్నట్టుగా వున్నట్లు గ్రామీణ ప్రాంతాల నుండి వార్తలు అందుతున్నవి. కలరా సోకిన గ్రామాలకు ఆరోగ్యశాఖవారు కలరానందులు పంపుతున్నారు. ఇప్పటికీ చాలినంత పిబ్బంది లేకపోవటమే వ్యాధిని అదుపులో వుంచలేకపోతున్నట్లు తెలియవస్తున్నది. వ్యాధి సోకిన పల్లెల ప్రాంతాల నుండి వచ్చిపోయే జనాభాతో పరిస్థితి సినిమా థియేటర్లు నాలా గద్దీగా వుంటున్నవి. (వి. వి.)

రాజవొమ్మంగి నాన్ బ్లాక్ ప్రతినిధి ఎన్నిక

రాజవొమ్మంగి, సెప్టెంబరు 6

తూర్పుగోదావరిజిల్లా ఎల్లవరం తాలూకా రాజవొమ్మంగి నాన్‌బ్లాకు ప్రతినిధికి ఎన్నికలు జరిగాయి. శ్రీ కొంగర అబ్బాయి దొరగారికి 10 ఓట్లు, శ్రీ ముప్పన వీర్రాజుగారికి 13 ఓట్లు రాగా, శ్రీ వీర్రాజుగారు ఎన్నికయ్యారు.

ఆంధ్రలో భూగర్భ పరిశోధన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

ఈ నెల మూడో తేదీన లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వై ఈశ్వరరెడ్డి అడిగిన ఒక ప్రశ్నకు గనులు, ఇంధనాలశాఖ మంత్రి శ్రీ కె. డి. మాళవీయా సమాధానమిస్తూ భారతి భూగర్భ పరిశోధనా సర్వే సంస్థవారి కోర్కెపై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 1962 మార్చి మాసంలో 14 జిల్లాలకు సంబంధించిన 30 నీటి సంధానసభ కాలను, నాగార్జునసాగర్ ప్రణాళికా కాలంలో అమలు జరపాలని కోరుతూ ప్రతిపాదనలను పంపించిందని తెలియజేశారు.

ఈ ప్రతిపాదనలను ప్రస్తుతం భారత భూగర్భ పరిశోధన సంస్థవారు పరిశీలించుచున్నారని కూడా తెలిపారు.

మరో ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ నాలుగో ప్రణాళికలో శ్రేయిదాని ఆమోదించబడిన పథకాలను 1966 లో తీసుకొని 1971 లో పూర్తిచేయబడతాయని చెప్పారు. (వి. వి.)

అ. భా. యువజన కాంగ్రెస్ మహాసభ

తిరుపతిలో సెప్టెంబరు 23నుండి

తిరుపతి, సెప్టెంబరు 10

అఖిలభారతి యువజన కాంగ్రెస్ ఐదవ సమ్మేళనము సెప్టెంబరు 23, 24 25 తేదీలలో తిరుపతివద్ద, వెంకటేశ్వర నగర్‌లో జరుగుతుంది. సమ్మేళనానికి కేంద్ర హోంశాఖా మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రారంభోత్సవం చేస్తారు.

భారతదేశపు అన్ని ప్రాంతాలనుండి ఐదు వేలమంది ప్రతినిధులు పాల్గొనగలరు. అమెరికా, సోవియట్ యూనియన్, యుగోస్లావియా, తదితర దేశాలనుండి సౌభ్రాతృత్వ ప్రతినిధివర్గాలు వస్తాయని అనుకుంటున్నారు.

ఆరబ్‌లీగ్ నుంచి వైదొలగనని ఆరబ్ రిపబ్లిక్ వాగ్దానం

కీట్, సెప్టెంబరు 9

ఆరబ్‌రిపబ్లిక్ నుంచి ఉపసంహరించుకొనవని ఐక్య ఆరబ్ రిపబ్లిక్ వాగ్దానం చేసినట్లు అధికారయత్న వర్గాలు చెప్పారాతి ఇక్కడ చెప్పాయి.

లెబనాన్ దౌత్య మార్గాలద్వారా జరిపిన కృషి ఫలితంగా ఆరబ్ రిపబ్లిక్ ఈ నిర్ణయం తీసుకున్నదని వారు అన్నారు. ఆరబ్ రిపబ్లిక్‌పై సిరియా చేసిన ఆరోపణలను ఒప్పించడానికి ఆబ్జర్వర్ కౌన్సిలు ఉపకమిటీగా ఆరబ్ రిపబ్లిక్ ప్రతినిధులు సమావేశం నుంచి వెళ్లిపోవడం సంతోషించుకొన్న విషయం పాఠకులకు విదితమే.

దేశంలో ఆడిటర్ల కొరత

కేంద్రమంత్రి శ్రీ కానుంగో వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

దేశంలో అర్హతలు గల అకౌంటెంట్లు, ఆడిటర్లు ఎక్కువగా లభించేటంగుకు అవసరమయిన మార్గాలను అన్వేషించవలసినదిగా కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ నిత్యానంద కానుంగో కేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్ల సభలో మాట్లాడుతూ అన్నారు. శ్రీ కానుంగో ఇన్‌స్టిట్యూట్ వారి సదుపాయాన్ని పరిశీలనకై ప్రారంభోత్సవం చేశారు.

దేశంలో అర్హతలుగల అకౌంటెంట్లకు, ఆడిటర్లకు అవసరం ఎక్కువగా వున్నదని ఆయన అన్నారు. ఇన్‌స్టిట్యూట్ వారు రూపొందించిన పథకాలప్రకారం ఇన్‌స్టిట్యూట్ వారు త్వరలో ప్రణాళికాంతానికి 6,000 మంది సభ్యులను మాత్రమే కలిగి వుంటారు. దేశంలో జరిగే ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధిదృష్ట్యా ఇది ఏమాత్రం సరిపోదు. అని శ్రీ కానుంగో అన్నారు.

ఫ్రాన్స్-జోర్డాన్‌ల దౌత్యసంబంధాలు

పారిస్, సెప్టెంబర్ 10

ఫ్రాన్స్-జోర్డాన్ దేశాలు తిరిగి దౌత్య సంబంధాలు ఏర్పరచుకున్నాయని ఫ్రెంచి విదేశాంగ శాఖ నేడు ప్రకటించింది.

డా. ప్రసాద్ భార్య రాజ్యసభ్యురాలు మృతి ఉపరాష్ట్రపతి డా. జాకీర్ హుసేన్ తన సంతాపం తెలిపారు.

ఉమ్మడి మార్కెట్లో అనుబంధ సభ్యత్వం, వలస విధానానికి కొత్త రూపమని శ్రీ నెహ్రూ

లండన్, సెప్టెంబరు 9

ఉమ్మడి మార్కెట్టులో కామన్వెల్తు దేశాలకు అనుబంధ సభ్యత్వం ఇవ్వడం కొత్తరూపంలో వలసవిధానం తల ఎత్తడానికి అవకాశ మిస్తుందని ప్రధానినెహ్రూ నేడిక్కడ భారత విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

అనుబంధ సభ్యత్వం సమస్యలో భారతదేశానికి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. అనుబంధ సభ్యత్వం ఆమోదించాలా, వద్దా అనే సమస్యపై ఆఫ్రికా దేశాలు తమకు తామే నిర్ణయించు కోవాలని ఆయన అన్నారు.

కామన్వెల్తు సభలో తీర్మానాలను ఆమోదించడం కాని, వోటు చేయడం కాని ఉండదని, అంచేత అనుబంధసభ్యత్వం సమస్యపై సభలో నిర్ణయం జరగరాదని

గృహం, ఉద్యోగం, సమాజ సంక్షేమాలను సమన్వయ పర్చాలి

వివాహానంతరం స్త్రీలు గృహాలకే పరిమితం అయితే జాతీయాభ్యుదయానికి అపారమైన నష్టం

భారత ప్రభుత్వం స్త్రీల విద్యకు, ఇతర సంక్షేమ కార్యక్రమానికి అవసరమైన మేరకు కాకపోయినా కొంతవరకైనా ప్రత్యేకంగా కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించుతూంది వివాహిత స్త్రీలందరూ సామాజిక కార్యక్రమాలలో పాల్గొనకుండా వివాహానంతరం యిండ్లకే పరిమితం అయితే దేశానికి, జాతి భవిష్యత్తుకు నష్టం కాదా? స్త్రీలకు ఈ డిగ్రీలు, ఈ ఉన్నత విద్య ఎందుకు? గృహం, ఉద్యోగం, సమాజ సంక్షేమం ఈ మూడింటివి స్త్రీలు సమన్వయ పరచు కోవలసిన అవసరం ఉంది అందుకు అనుగుణంగా ఆధునిక స్త్రీ, పురుషుల దృక్పథంలో మార్పు రావాలి.

మొన్నీమధ్య విశాలాంధ్ర మహిళాభ్యుదయం శిక్షణలో భార్యాధర్మ లియవురూ ఉద్యోగాలుచేస్తున్న రెండు కిటుంబాల చరిత్రను చిత్రిస్తూ ఒక కథ ప్రచురించబడింది. భార్య ఆఫీసుండి తిరిగి వచ్చే సమయానికి గృహకృత్యాల నిర్వహణలో కొంతసాయపడి ఆమెకు కొంత విశ్రాంతి నివ్వాలనే భర్త, ఆయన "ఆడంగిపనులన్నీ" నెత్తికి బాధపడిపోయే ఒక ఉద్యోగస్థురాలు, "నేను మగమహారాజును కనుక ఏ పనీ ముట్టుకోను. అటు ఆఫీసు పనితోను, ఇటు గృహకృత్యాలతోను భార్య సతమత మవవలసిందే." అనే అభిప్రాయంతో నిర్దాక్షిణ్యంగా కక్కటిల్లిపోతున్న పనికూడ ఒక చెంచాడు పాలు ఇవ్వ నిరాకరించే ఒక అహంకారి; వంటిపిల్ల ఏమయిపోతున్నదో అనే ఆదుర్దాలో అందోళనలో ఎంత మగవాడయితే మాత్రం కన్నకూతురుకి ఒక చెంచాడు పాలైనా పట్టకూడదా అనే భావం లేగ మనసులో మెదులుతూవున్న ఆ అహంకారి భార్య, ఈ నలుగురి మనస్తత్వాలు సునిశితంగా ఆ కథలో వివరించబడినాయి.

ఈ ఆధునిక యుగంలో యువతీయువకులందరూ పై వివరించిన కథ లోని సమస్యలను ఎదుర్కొంటున్నారు. కలతలుతేకుండా, సామరస్యంతో సంసారం నిర్వహించాలంటే, విద్యావంతులు, ఉద్యోగస్థులు అయిన యువతీయువకులు ఈ సమస్యలను పరిశీలించి పరిష్కరించాలిసిన బాధ్యతను గుర్తించాలి. నేటి సాంఘిక రాజకీయ వాతావరణం వారిమీద ఈ గురుతర బాధ్యతను వేస్తున్నది.

శరవేగంతో పరిణామం

గత రెండు దశాబ్దాలుగా "స్త్రీలు చదువుకోకూడదు, ఉద్యోగాలు చేయకూడదు" అనే భావం, శరవేగంతో మారిపోతున్నది. ఎక్కడ చూసినా మనకు అన్ని రంగాలలోను ఉద్యోగాలు చేస్తున్న స్త్రీలు కనిపిస్తున్నారు. ఈ వాంఛనీయమైన మార్పుకి ప్రభుత్వం కూడా దోహదం చేస్తున్నది. మహిళల విద్యాభివృద్ధికి అనేక ప్రణాళికలు అమలులోకి వస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ప్రత్యేక కమిటీల నియామకం కూడ జరుగుతున్నది. దేశ అవసరాల దృష్ట్యా టీచర్లుగాను, గుమాస్తాలుగాను, మంత్రసానులుగాను, గ్రామసేవికలుగాను మహిళలుండే దరఖాస్తులు విస్తారంగా వస్తున్నాయి. సాంఘిక సంక్షేమ శాఖలలో అసంఖ్యాకమయిన స్త్రీలు ఉద్యోగాలను నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా మహిళలకోసం కిరాణాలు ఈ సంవత్సరమే మరికొన్ని పట్టణాలలో ప్రారంభించారు. రాజ్యాంగ చట్టంలోని కొన్ని నిబంధనల ద్వారాను, తదనంతరం ప్రాముఖ్యతనుబట్టి కొన్ని చట్టాల ద్వారాను సమాజంలో మహిళల స్థాయి కొంతవరకు పెరిగింది. విద్యావంతులయిన స్త్రీలు ఉద్యోగినులయిన స్త్రీలు మనకు అన్నిరంగాలలోను కన్పిస్తున్నారు. ముందుముందు, మన దేశంలో ఉద్యోగినులయిన స్త్రీల సంఖ్య విపరీతంగా పెరిగే మూలనున్నాయి.

పురోగమనాన్ని అడ్డేశక్తిలేదు

ఈ పురోగమనాన్ని వెనక్కి తప్పగలశక్తి ఈ నాడులేదు. ఈ విధంగా ఉద్యోగాలు చేసే స్త్రీల సంఖ్య పెరిగిన కొలదీ, విధిగా ఈనూతన పరిస్థితుల వలన, ప్రతి సంసారంలోను, కొన్ని ప్రత్యేక సమస్యలు తల ఎత్తుతాయి. సంసారంలోని, వివిధ వ్యక్తుల మధ్య క్రొత్తరకమయిన సర్దుబాట్లు అవసరమవుతాయి. సంసార నిర్వహణలో నూతన దృక్పథాన్ని ఇటు, భార్యఅటు భర్తాకూడ అలవరచుకోవలసివుంటుంది. సమాజపరిధిని దాటి వ్యక్తి జీవితాన్ని గడపలేడు కనుక ఇవి దాటి వేయలేని సమస్యలుగా పరిణమించి తీరుతాయి. గృహ ప్రాంగణమును వీడి ఆఫీసులలోను, సంఘ పురోభివృద్ధి కార్యక్రమాలలోను మహిళలు పాల్గొనుటవలన వుత్పన్నమయిన నూతన సమస్యలివి ఆఫీసుపని, ఇంటిపని సమన్వయించుకొనడంలో ఎదురయ్యే సాధక బాధకాలను భార్యాభర్త లిరువురూ సేవ్వతోను ఓర్పుతోను పరిష్కరించుకోవలసిన అవసరమున్నది.

మగవాని ఆధిక్యతాభావం; స్త్రీ న్యూనతాభావం

తరతరాలుగా ఇంటియందే ఉండి గృహకృత్యాలు నెరవేర్చుకోడానికి అలవాటుపడినది స్త్రీ ఒక్కసారిగా ఆఫీసుపని, ఇంటిపని సమన్వయించుకోవలసివస్తే ఆమెకిది సాధ్యం కాకపోవచ్చును. ఈసమస్యా పరిష్కారంలో సంసారంలోని ఇతరవ్యక్తుల, ముఖ్యంగా భర్తయొక్క సహాయ సహకారాలు అవసరమవుతాయి. ఈ సహకారం పొందడానికిగాని, ఇవ్వడానికిగాని, ఒంటబట్టిపోయిన మన ఆచారాలు, సనాతన భావాలు, ధాంధస అభిప్రాయాలు అడ్డువస్తూ ఉంటాయి. మగవాడు గృహకృత్యాలు నిర్వహించడం ఒక న్యూనత అనే భావం, సదా స్త్రీ పురుషు లియవుర్లోనూ మెదులుతూ ఉంటుంది. ఈ మాదిరి మనస్తత్వాలలో మార్పు ఒక్కసారిగా వివాహమయిన మరునాడే కలగాలంటే కష్టసాధ్యము ఈరకమైనదానికి పూనాదులు చాలా చిన్న వయస్సులోనే వేయాలి. లేతవయస్సులోనే చిన్నతనంలో ఈ అభిప్రాయాలు పెంపొందించడానికి తల్లిదండ్రులు ముఖ్యంగా మహిళలు కృషి చేయాలి.

రెండు వైపులు

సాధారణంగా మన మధ్య తరగతి గృహస్థులలో పెద్దలు ఆడపిల్లలనుండి ఒక వైఖరి, మగ బిడ్డలనుండి ఒక వైఖరి ప్రదర్శిస్తూ ఉంటారు. "అబ్బాయి స్నానం చేస్తాడు గాని పేడనీళ్లు తోలుతడమ్మా" అని, "బాబుకు చేస్తాడు పీటవేసి మంచినీళ్లు, కంచం పెట్టమ్మా" అనే ఆదేశాలు ప్రతి ఇంట్లోను మనం వింటూ వుంటాము. బోజనం చేసిన కంచం ఎత్తి అవతల పడేయడం అబ్బాయికి నామోషి. స్నానానికి నీళ్ళు తోలుపుకోవడం నామర్దా. స్వంత బట్టలు ఆరవేసికోడం పరువుతక్కువ. కొన్ని గృహాలలో స్టు, తువ్వాలు దగ్గరనుండి ఆడపిల్లలే అందియ్యాలి. ఈ విధంగా నిత్యం అబ్బాయిని ఎత్తిపెట్టటం వలన తానొక అపరూప వ్యక్తినన్నే భావాన్ని వాడి మనస్సులో అలేత వయస్సులో కలిగించిన వాళ్ళవుతున్నారు. అదే విధంగా ఆడపిల్లల మనస్సులో ఒక న్యూనతాభావం అభివృద్ధి చెందడానికి అవకాశం కలిగిస్తున్నారు. అబ్బాయిలూ, అమ్మాయిలూ ఇరువురూ హైస్కూలులలోగాని, కాలేజీలలోగాని చదువుతున్న విద్యార్థులయినా సరే వారి ఎడల తల్లిదండ్రుల వైఖరిలో ఈ భేదం కన్పించుస్తున్నది. "ఏ చదువెంతవరకు పెళ్ళిఅయ్యేవరకేగదా" అనే భావం వారి చిన్న మనస్సులో నూరిపోయడంజరుగుతున్నది. ఇక చదువుకొన్నా ఉద్యోగం చేసినా వివాహానికి ప్రాధాన్యం, దానిని ఒక లక్ష్యంగా పెట్టుకుని క్రింద చూడడం యువకులకు అలవాటుపోతున్నది.

వివాహమైన వెంటనే ఉద్యోగానికి స్వస్తి

సమాజ శ్రేయస్సు కొరకు సమాజంలో భాగస్వాములుగా తాను నిర్వర్తించవలసిన ఒక బాధ్యతగా కాకుండా, ఎప్పుడు వివాహమవుతుందా, అదే నా జీవన పరమావధి అనే దృక్పథం ఏర్పడుతున్నది. వివాహమయినా ఉద్యోగాలు మానివేసిన అసంఖ్యాకమయిన మహిళలను మనం చూస్తున్నాం. ఈ రకంగా రెండు తరగతులకు చెందిన భావాలను బాల బాలికలలో పెంపొందింప చేయడం మనకు తెలియకుండా జరిగిపోతున్నది. ఆ లేత వయస్సులో ఒక విధమయిన ఆధిక్యతా భావాలు కల్పించి మరొక విధమయిన న్యూనతాభావం అమ్మాయిలలో కలిగిస్తే, ఆ భావాలే మనసులో నాటుకుపోయి, పెద్దవాళ్ళయేసరికి శాఖోపశాఖలుగా విస్తరించి తీరుతాయి. తరువాతతేలితంగా ఈనవపరిస్థితులకు తట్టుకోలేక, వాటికి అనుగుణంగా సంసారాన్ని చక్కదిద్దుకోలేక, బాధపడవలసిన అవసరం కలుగుతుంది. కనుక బాలబాలికలలో ఈ రకమయిన దురభిప్రాయాలు ఏర్పడకుండా నేటి పెద్దలందరూ జాగ్రత్తవహించాలి.

భరించేవాడు : భరించబడేదా ? లేక సహచరులా ?

జీవితంలో స్త్రీ పురుషులిరువురూ సమానులు. ఒకరిమీద మరొకరిఆధిక్యత చూపుకోడంకన్నా, సహచరులుగా సంసారాన్ని చక్కదిద్దుకోవలసిన శేష్టను యువతీ యువకులు పెంపొందించుకోవాలి అనే భావాన్ని ఇరువురిలోను కలిగించాల్సిన అవసరమున్నది. సంపాదించి తెచ్చి ఇంట్లో పడేస్తే గృహనిర్వహణ సాధక బాధకాలన్నీ ఇల్లాలిదే అనే దృక్పథం మారి గృహనిర్వహణ అనేది భార్యాభర్త లియవురి సమాన బాధ్యతా అనే విషయాన్ని చిన్నప్పటినుంచి బాల బాలిక లియవురూ గుర్తించేటట్లు చేయాలి. "ఇవి ఆడవారి పనులు. నేను ముట్టుకోనాళ్ళి" అనే భావం మగవారిలో కలుగకుండా చిన్నప్పటినుంచి తల్లిదండ్రులు ఇవ్వాలిసిన అవసరం తల్లిదండ్రులమీద వున్నది. అవసరమయినపుడు ఏ పనినయినా చేసికోగల ఓర్పు, సహనం ఇరువురిలోను అభివృద్ధి చెందేటట్లు ప్రయత్నించాలి.

జాతీయాభ్యుదయానికి ఆటంకం

ఈ విధమయిన తారతమ్యాలు యువతీయువకులు వారి బిడ్డల వ్యక్తి యెడల కొన్ని అవాంఛనీయమయిన పరిణామాలకు దారితీసే అవకాశంవుంది. భారత ప్రభుత్వం కొన్ని కోట్లరూపాయలు ప్రత్యేకంగా మహిళాభ్యుదయానికి ఖర్చు చేస్తున్నది. అనేకమంది స్త్రీలు విద్యావంతులుగా వున్నారు. ఈ వివాహితులయిన స్త్రీలందరూ సామాజిక కార్యక్రమాలలో పాల్గొనకుండా వివాహమే ధ్యేయంగాఉంచుకొనినట్లయితే దేశానికి

(మిగతా 4 వ పేజీలో)

జాతీయార్థికరంగంలో స్త్రీల స్థానం ఏమిటి?

సంతానోత్పత్తి మాత్రమేనా? జాతీయ సంపదఉత్పత్తిలో కూడా పాలు ఉన్నదా?

వివాహం అయిన వెంటనే స్త్రీలు ఉద్యోగం మానివేయాలని అంటే మనదేశంలో వ్యవసాయ రంగంలో శ్రమించుతున్న సుమారు రెండుకోట్ల వ్యవసాయ. కార్మిక, కర్షక స్త్రీలు పనులు మానివేసి యిళ్ళకు పరిమితం కావాలికదా! వ్యవసాయేతర రంగాలలోఉన్న సుమారు 44 లక్షలమందికూడా ఫ్యాక్టరీలలో. కార్యాలయాలలో పనులుమానివేసి యిళ్ళకే పరిమితం కావాలి కదా! ఈ విధంగా చేయాలనడం జాతీయార్థిక రంగంలో స్త్రీకి ఎట్టి స్థానంలేదని, ఆమె పని పిల్లలను కనడం వంట చేయడం మాత్రమేనని - అనడంకాదా? ఇందువలన స్త్రీలకు, దేశానికి పురోభివృద్ధి కలుగుతుందంటారా? స్త్రీలు - ఉద్యోగాలు అన్న సమస్యను ఈ దృష్టితో నేడు ప్రతిఒక్కరూ స్త్రీలు పురుషులు కూడా ఆలోచించ వలసిన అవసరం ఉంది.

కొన్ని అంకెలు, చూసి చదవడానికి కొంచెం బోరుగానున్నా, అంకెలూ ఎన్నో అగాధసత్యాలు ఇమిడి ఉంటాయి. నేడు మన దేశంలోఉన్న స్త్రీల జీవితానికి సంబంధించిన అతిముఖ్యమైన విషయాలు ఈఅంకెల్లో ఇమిడిఉన్నాయి 1951 లో మన దేశ జనాభా 36 కోట్ల 66 లక్షలలోను 17 కోట్ల 34 లక్షలమంది స్త్రీలు. ఇందులో బాలికలు, ముదుసలివారు 8 కోట్లు పోగా 9 కోట్ల 34 లక్షలమంది దేహదారుఢ్యంకల్గి కష్టపడగలరు. ఇందులో నూటికి 70 మంది అనగా 6 కోట్ల 44 లక్షల మంది వ్యవసాయ రంగంలోను మిగిలిన 2 కోట్ల 90 లక్షల మంది వ్యవసాయేతర రంగంలోనూవున్నారు.

వ్యవసాయ రంగంలో గ్రామసీమలలోవున్న 6 కోట్ల 44 లక్షలమంది స్త్రీలలోను అందరూ ఆర్థికంగా స్వయంపోషకత్వంకల్గి లేదా సంపద ఉత్పత్తి కార్యక్రమంలో పాల్గొంటున్నవారుకారు! కాదు. అందులో నూటికి 30 మంది అంటే 1 కోటి 93 లక్షలమంది అంటే దాదాపు 2 కోట్ల మంది వ్యవసాయోత్పత్తి కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

ఇక వ్యవసాయేతర రంగంలో ఉన్న 2 కోట్ల 90 లక్షలమంది స్త్రీలలోను పరిశ్రమలలోనో, ఇతర ఉద్యోగాలలోనో ఏదో ఒక రూపంలో జాతీయార్థిక రంగంలో పనిచేస్తున్నవారు సంపాదన పరులు 44 లక్షలమంది మాత్రమే ఉన్నారు.

అంటే మొత్తంమీద వ్యవసాయోత్పత్తిలోను, వ్యవసాయేతర రంగాలలోను దేశీయార్థిక విధానానికి తోడ్పడుతూ సంపాదన పరులుగా ఉన్నవారు 2 కోట్ల 87 లక్షలమంది మాత్రమే ఉన్నారన్నమాట. దేహదారుఢ్యంకల్గి పనిచేయడానికి వీలున్న 9 కోట్ల 34 లక్షలమంది స్త్రీలలోను మిగిలిన 6 కోట్ల 97 లక్షలమంది జాతీయార్థిక జీవితంలో సంబంధం లేకుండా పిల్లలనుకంటూ వంటచేస్తూ యింటికి మాత్రమే పరిమితం అవుతున్నారు.

1961 జనాభా లెక్కల ప్రకారం మన దేశ జనసంఖ్య 44 కోట్లు. అంటే దాదాపు 10 కోట్లు పెరిగింది. ఈలోగా స్త్రీవిద్య, ఉద్యోగావకాశాలు మరికొంతవెనుకగా మనిషిఅనుకున్నా నాల్గింట మూడు వంతులమంది స్త్రీలు దేశీయసంపద ఉత్పాదక కార్యక్రమంతో సంబంధం లేకుండా నే ఉన్నారు.

దాదాపు 7 కోట్ల మంది స్త్రీలు రోజుకు నాల్గడాలమీద పనిచేసి సంవత్సరానికి సుమారు 630 కోట్లు విలువచేసే పని చేయగలరు అంటే నేడు మన దేశం ఎంతగానో పోతున్నదో చెప్పవచ్చు.

"పనిచేస్తాం, పనిదొరుకుతుండి"అన్న లక్షలాది స్త్రీ, పురుషులకు ప్రభుత్వం నేడు పని చూపించలేకపోతున్న మాట వాస్తవం. నిరుద్యోగుల సంఖ్య రోజు రోజుకి హెచ్చుతున్నమాట కూడా వాస్తవం.

"ఇటువంటి పరిస్థితిలో స్త్రీలు ఉద్యోగాలకు రావడంలేదు; జాతీయ ఉత్పాదక కార్యక్రమంలో పాల్గొనడంలేదు; అందుచేత నిరుద్యోగ సమస్యకు పరిష్కారమార్గం ఏమిటి?" అన్న ప్రశ్న రావచ్చు. అయితే దీని వల్లనైంటి నే, నిరుద్యోగ సమస్యకు స్త్రీలు ముందుకురావడంలేదా? అన్న ప్రశ్నే ఉదయించక మానదు. స్త్రీలు ముందుకు రాకపోవడానికి ప్రధాన కారణం నిరుద్యోగ సమస్యకాదేకాదు. అసలు కారణం వారికి తగు విద్య లేకపోవడం అన్నదే. ఇది అందరికీ తెలిసి ఉన్నదే. నేడు మనదేశంలోను, తెలుగు దేశంలోను చదువుకున్న స్త్రీలు నూటికి 10 మంది; అందులో ఉన్నతవిద్య పొందిన స్త్రీలు నూటికి అయిదు గురుకూడా లేరు.

విద్య లేకపోయినా చేతి పనులు శిక్షణనొంది యింటివద్దనేఉండి ఉత్పత్తి కార్యక్రమంలో పాల్గొనడానికి అవకాశం యివ్వని విధంగా వైనాన్ స్త్రీ జాతీయార్థిక విధానానికి తోడ్పడగలరు. ప్రభుత్వం ఆ విధంగా చేస్తూందా? అంటే అది చాలా స్వల్పంగా జరుగుతున్న మాట వాస్తవం.

అయితే ప్రభుత్వం దేశంలోని అత్యధిక సంఖ్యాక స్త్రీలకు పని మాపించడంలో విఫలమవుతూందని స్త్రీలు నిస్సహాయత కలిబుచ్చుతూ ప్రశ్నకులుగా ఉండిపోవడమేనా? లేక అందుకోసం నిర్విరామకృషి చేయాల్సిన అవసరం ఉన్నదా? అన్నదే నేటి ప్రధాన సమస్య.

పిల్లలను కనడానికి, వంటయింటికి మాత్రమే పరిమితం అయినంతవరకు స్త్రీ జాతికి విముక్తిలేదని, ధాంధసులు అన్నారు. ప్రగతి భావాలుకల్గిన అందరూ అంగీకరిస్తారు. కాని ఆచరణలో వచ్చే అడ్డంకులను చూసి చాలమందిలో వెనుకంజవేసే తత్వం నేడు వ్యాపించుతూంది.

వివాహం అయిన వెంటనే స్త్రీలు ఉద్యోగం మాని వేయడం మంచిదని లేదా కనీసం యిద్దరు బిడ్డల్నికని దాంపత్యంలోని తొలి మాధుర్యం చవిచూసిన తరువాత కాని ఉద్యోగంమాట తలపెట్టవద్దని ఇటీవల విద్యాధికులైన స్త్రీలలోనే కొందరు అభిప్రాయ పడుతున్నారు. దేశ జనాభాలో నూటికి90మంది లెక్కాడితే కాని దొరకనివారు. అదే విధంగా స్త్రీలలో నూటికి 10 మంది మినహా మిగిలినవారందరూ కాలు మీద కాలువేసుకుంటే కడుపే పండుగలు కారు. నేటి ఆర్థిక పరిస్థితులలో స్త్రీలుకూడా ఆర్జన పరులుగా ఉండవలసిన స్థితి ఏర్పడుతున్నది. "ఉద్యోగాలు కావాలని" రోజు రోజుకు స్త్రీలు ముందుకువస్తున్న వాస్తవస్థితిని ఎవరూ కాదనలేరు.

పని, పనిచేయడానికి అనువైన పరిస్థితులు - ఇవి నేడు సమకూర్చుకోవలసిన విషయాలు. వివాహం అయిన తరువాత స్త్రీలు ఉద్యోగాలు చేయాలంటే "విశాలాంధ్ర మహిళాభ్యుదయం"లో అనేకమంది స్త్రీలు ఉద్యోగించుకున్నట్లు, భార్యాభర్తలకు ఒకేమోట పని, వారి బిడ్డల సంరక్షణ, రవాణా సౌకర్యాలు, ప్రసూతి సెలవులు మున్నగునవి అవసరం. పురుషునికి లేని ఒక పవిత్రమైన బాధ్యత స్త్రీ మీద ఉన్నది. అది ఆమె మాతృత్వ బాధ్యత. ఈ మాతృత్వ బాధ్యతను - సమాజం పవిత్రంగా ఎంచి ఆమెకు అవసరమైన సౌకర్యాలు కల్గించడానికి బహుళ సంపాదించి తెచ్చి ఇంట్లో పడేస్తే గృహనిర్వహణ సాధక బాధకాలన్నీ ఇల్లాలిదే అనే దృక్పథం మారి గృహనిర్వహణ అనేది భార్యాభర్త లియవురికి సమాన బాధ్యతా అనే విషయాన్ని చిన్నప్పటినుంచి బాల బాలిక లియవురూ గుర్తించేటట్లు చేయాలి. "ఇవి ఆడవారి పనులు. నేను ముట్టుకోనాళ్ళి" అనే భావం మగవారిలో కలుగకుండా చిన్నప్పటినుంచి తల్లిదండ్రులు ఇవ్వాలిసిన అవసరం తల్లిదండ్రులమీద వున్నది. అవసరమయినపుడు ఏ పనినయినా చేసికోగల ఓర్పు, సహనం ఇరువురిలోను అభివృద్ధి చెందేటట్లు ప్రయత్నించాలి.

జాతీయాభ్యుదయానికి ఆటంకం

ఈ విధమయిన తారతమ్యాలు యువతీయువకులు వారి బిడ్డల వ్యక్తి యెడల కొన్ని అవాంఛనీయమయిన పరిణామాలకు దారితీసే అవకాశంవుంది. భారత ప్రభుత్వం కొన్ని కోట్లరూపాయలు ప్రత్యేకంగా మహిళాభ్యుదయానికి ఖర్చు చేస్తున్నది. అనేకమంది స్త్రీలు విద్యావంతులుగా వున్నారు. ఈ వివాహితులయిన స్త్రీలందరూ సామాజిక కార్యక్రమాలలో పాల్గొనకుండా వివాహమే ధ్యేయంగాఉంచుకొనినట్లయితే దేశానికి

(మిగతా 4 వ పేజీలో)

వైద్యవృత్తిలో స్త్రీలకు ప్రత్యేక అవకాశాలు: నేటి పరిస్థితి

ఆధునిక జీవితంలో అన్నివిధాలా స్త్రీలకు అనువైన ఈ వృత్తిలో ముందంజ వేయవలసిన ఆవశ్యకత

ఆధునిక అవకాశాలలో స్త్రీలకు అత్యంతాను కూలమైనవి వైద్యవృత్తి ఓర్పుతో, సహనంతో, సహజమైన ఆదరణభావంతో, ఆమె రోగులను చూడటమే కాక, స్త్రీగా ఆమె జీవితానికి అన్నివిధాలా అనువైన వృత్తి వైద్యం ఇటువంటి వైద్యవృత్తిలో, నర్సింగ్‌లో స్త్రీలు అన్నివిధాలా ముందంజ వేయవలసిన అవసరాన్ని, అందుకు నేడుగల ప్రత్యేక అవకాశాలను శ్రీమతి డాక్టర్ కె జానాబాయి ఇందులో వివరించారు.

మనం ఆడవాళ్ళం అని చెప్పకోవడంకాదుగాని, మగవారిలోకంటే ఆడవారిలో, సహనం, దయ, సేవాసక్తి సహజంగా యెక్కువగా వుండే గుణాలు. చాలాకాలంగా యింట్లో నుండి బయటికివచ్చే స్వాతంత్ర్యం స్త్రీకి లేకపోవడంవలన, ఆమె తన యింట్లోనే భర్తను, బిడ్డలనుసంరక్షించుకుంటూ వుండేది. ఇప్పుడు రోజులు మారాయి, మనదేశంలోకూడా అనేక రంగాల్లో స్త్రీలు ప్రవేశిస్తున్నారు. పురుషులతో భోటీలుపడి, బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఈనాడు, యింయమించు అన్ని రంగాలలోనూ, స్త్రీలు ప్రముఖ పాత్రలను నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా వైద్యవృత్తిలో - నా ఉద్దేశ్యం - వైద్యవృత్తిలో రాణించినట్లు, సాధారణ స్త్రీ మరి ఏ యితర వృత్తిలోనూ, రాణించలేదేమో! యెందుకంటే, - డాక్టర్ రోగుల్ని బిడ్డల్లా చూసుకోవాలి. చిరాకు పడకుండా, అసహ్యించుకోకుండా, సానుభూతితో, ఓర్పుతో, రోగుల్ని పసిపాపల్లా లాలించి పూర్వగతి కల్గించాలి. ఒక్కొక్కసారి, మందుకంటే డాక్టరుచూపే ఆదరణ, మంచి మనసే, రోగికి ఎక్కువతృప్తి నిస్తుంది. ఈ విధమయిన సటువంటి దయార్ద్రహృదయం, బిడ్డల్ని కని, పెంచి, పెద్దచేసే స్త్రీకి సహజంగావుంటుంది. పురుషులకు వుండదని గాదు, సృష్టి సహజంగా వారి స్వభావంచేసు. వారిస్వాపకాలుచేసు. ఇప్పుడు లోకంలో వుండే రోగాల్లో సగం మానసికమయినవి రోగికి ధైర్యం మాటలలో భయం పోగొట్టి ధైర్యం చెప్పడం ఎంతయినా అవసరం. రోగికొక్కొక్క సారుచికాకు కలుగవచ్చు. బిడ్డ మారామచేస్తే తల్లి యెలా సర్దుకుపోతుందో ఆలాగే డాక్టరు కూడా సర్దుకుపోవాలి. అందులోనూ స్త్రీలు డాక్టర్లుగా ఉండటం స్త్రీలు ఎక్కువగా అభిలషిస్తారు.

మన దేశ జనాభాసుబట్టి, చూస్తే, నేడు దేశంలో డాక్టర్ల సంఖ్య చాలా తక్కువ. సుమారు 6 వేల మందికి, ఒక డాక్టరు చొప్పున వున్నారు. అదయినా, మనం, గతి రెండు సంవత్సరాల క్రితం, మాత్రమే సాధించగల్గాం. ఈ విషయాన్ని గుర్తించి, ప్రభుత్వం, వైద్య కళాశాలల్లో స్త్రీలకు ఇంచుమించు మూడవవంతు సీట్లను కేటాయించడం జరుగుతోంది. మధ్యతరగతివారికి వీరవారికీ, యెన్నో రకాల స్కాలర్‌షిప్‌లు వున్నాయి. హరిజనులకు, గిరిజనులకు ఉచిత విద్యా సౌకర్యాలున్నాయి. అయితే, వైద్యవృత్తి చేపట్ట దలచుకొన్న, స్త్రీలు చదువు పూర్తిచేసి, పాసుకావడంతోటే సరిపోదు. గవర్నమెంటు ఉద్యోగంలో వెంటనే చేరవచ్చును.

"పిల్లల్ని కంటూ యింట్లో ఉండవలసిన దానికి ఉద్యోగం ఏమిటి!" అనో లేక "సమాన హక్కులు కావాలంటున్నారుగా! ప్రత్యేక హక్కు లెందుకు?" అనో - కించపరచడం స్త్రీ మాతృత్వ భాగ్యతను కించపరచడమే అవుతుందిగాని, స్త్రీకి, పురుషునితో బాటు సమాన బాధ్యతలు నిర్వహించడానికి సమానావకాశాలుకల్పించినట్లు అవదు.

జాతీయార్థిక విధానం, పరభాగమైన స్త్రీలతోడ్పాటు లేనిదో పురోగమించుతుందనడంలో.

స్త్రీలు - ఉద్యోగాలు - అన్న సమస్యను జాతీయార్థిక అభివృద్ధి దృష్టిచూసినప్పుడే సరియైన, సక్రమమైన నిర్ణయాలుకుగల్గుతాయి. లేని పక్షంలో తరతరాలుగా పురుషుడు సంపాదించేవాడు, స్త్రీ ఇంటిని తీర్చేదిగానే ఉంటుంది. ఇందుకు ఆధునిక స్త్రీ అంగీకరించుకుందా? దేశపురోభివృద్ధిలో తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించుకుందా?

— హితైషి

డాక్టర్ జె. వి. లక్ష్మి ఎం. బి., బి. ఎస్.,

డాక్టర్ కె. జానాబాయి ఎం. బి., బి. బిస్.,

గ్రామాలలోగాని, పట్టణాలల్లోగాని స్త్రీలకు తమచేతనయినంతలో పుపయుక్తంగావుంటూ సులభంగా జీవనాధారాన్ని సంపాయించుకోవచ్చు. వైద్యవృత్తిలో మరో సదుపాయం-స్వతంత్రంగా జీవించే అవకాశం అంటే, నా అభిప్రాయం అభిమానంకొద్దీ, చాలామంది స్త్రీలకు ఒకక్రింద పనిచేయడం, యిష్టముండదు అదీగాక, గవర్నమెంటు ఉద్యోగంలో చేరితే, ముఖ్యంగా వివాహమయిన స్త్రీలు, ఈ ట్రాన్స్‌ఫర్‌ల మూలంగా, భర్త ఒకచోట, తనొకచోట, మధ్య పిల్లలుంటే, వారి చదువులదృష్ట్యానుండీ స్థిరంలేక బాధపడవలసి వస్తుంది. అలాంటివారికి, ఒక స్థిర ఆర్థిక స్థోమత తక్కువ వున్నా, మొదట్లో కొద్ది పెట్టుబడితో, ప్రైవేటు ప్రాక్టీసు మొదలుపెట్టి ప్రాక్టీసు వచ్చినకొలదీ నర్సింగ్ హోమ్ వృద్ధి చేసుకుంటూ ఒకచోట వుండి అటుపిల్లల్నీ, ఇటు భర్తను చూచుకుంటూ కుటుంబంలో యెలాంటి ఒడుదుడుకులూ లేకుండా స్వతంత్రంగా, నిలకడగా జీవిస్తూ నలుగురికి సహాయకారిగా వుండవచ్చు.

నర్సింగ్, మిడ్‌వైఫరీ

నర్సులకు, మంత్రసానులకు కూడా నేడు మంచి అవకాశములున్నాయి. ఇదివరలో మంత్రసానులు గ్రామాలలో మూఢనమ్మకాలు అవలంబించి, పుసుగుపోసేవారు. ఇప్పుడు వీరికి కొంతవరకు శాస్త్రీయ శిక్షణ యిచ్చి, పల్లెలలో పుట్టుగు పోయడానికి అనుగుణంగా చేస్తున్నారు అదేవిధంగా ఆయాలకుకూడా కొంత శిక్షణ గరపుతున్నారు. నర్సులకు ప్రత్యేకంగా రాష్ట్రాలలో నర్సింగ్ సర్వీసును ఏర్పాటు చేయాలనీ, ఆరోగ్యశాఖ డైరెక్టరు సలహానిచ్చేందుకు ఒక నర్స్ సూపరిన్‌టెండెంటును నియమించాలనికూడా ప్రణాళికా సంఘం నిర్ణయించింది. హెల్త్ విజిటర్స్, ఆయాలకు కూడా శిక్షణ యిస్తున్నారు.

శాస్త్రీయ విజ్ఞానం పెంపొందంతో అన్ని రంగాలమాదిరి గానే వైద్యరంగంలోకూడ ఎన్నో విమర్శన పరిణామాలు సంభవించాయి. దేశంలో వైద్య పరిశోధనా కార్యక్రమాలన్నీ వైద్యపరిశోధనామండలి-అంటే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చి నిర్వహిస్తోంది. కలరా, కుష్టు, మశూచికం, మొదలయిన అంటువ్యాధులకు సంబంధించిన పరిశోధనలను తీవ్రతరం చేయడానికి, శాశ్వత పరిశోధనా కేంద్రాలను నెలకొల్పడానికి కూడ తృతీయ ప్రణాళికలో అవకాశాలు కల్పించారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుకూడా ఎక్కువచేశారు. ఈ రకంగా వివిధ పరిశోధనల ఫలితంగా వైద్యవృత్తికి నేడు మంచి అవకాశాలు లభించాయి. ఈ అవకాశాలు కేవలం వైద్యులకేగాక, రోగులకు కూడ మిక్కిలి సహాయకారి కొతున్నాయి. ఉదాహరణకు చెప్పాలంటే: క్షయ, టైఫాయిడ్, నిమోనియా, కేన్సర్ మొదలయిన రోగాలంటే పూర్వం ప్రజలు విపరీతంగా భయపడేవారు. అనిశోకి లేచాలు, చనిపోయిన శ్లేష్మభావించేవారు. కాని, నేడు వాటిని మొదట్లోనే తెలిసికొని సులభంగా నివారించడానికి మందులు, మార్గాలు ఏర్పడ్డాయి.

పుయిటి కేసులకుకూడా, కొప్పులు తెలియకుండా, బాధ తగ్గించి కాన్పులు చేసే ఔషధాలు, అవకాశాలుకూడ నేడు వచ్చాయి. అదేవిధంగా, శస్త్రచికిత్స అన్నా నేడు భయం తొలగిపోయింది. జాతీయరిత్యామాస్తే నిన్న మొన్నటివరకూ 15-20 మైళ్ళ వరకు ప్రయాణం చేసినా, ఆసుపత్రులు అందుబాటులో లేని గ్రామాలు అసంఖ్యాకంగా ఉండేవి. కాని నేడు సుమా 5-6 మైళ్ళలోపునే పూర్తి ఏర్పాట్లతోవున్న ఆసుపత్రి కాకపోయినా, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అయినా, వున్నదని చెప్పవచ్చు. ఈ అవకాశాలను వినియోగించుకొని, మన మన సోవర

పరిపైరు తెగులును నిరోధించడానికి మందు

వరంగల్లు, సెప్టెంబరు 8

వరంగల్లు జిల్లాలోని మహబూబాబాద్, మరిపెడ, నెల్లికుదురు, ఘనపురం, సంగెం బ్లాకులలో పరిపైరులకు సంభవిస్తున్న "గాడ్ ఫ్లైయి" అనే తెగులును నిరోధించడానికి ముందులు చల్లడం ప్రారంభించినట్లు యీ వారం జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ గులాం మహ్మద్ మరీఫ్ తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వ సర్వ సంరక్షణ శాఖ సహకారంతో యిప్పటికి సుమారు 5,000 ఎకరాల విస్తీర్ణంలో యీ కార్యక్రమం అమలు జరిగినట్లు ఆయన తెలియజేశారు.

ములుగు బ్లాక్‌లో పెద్ద ఎత్తున యీ పని జరగవలసి వున్నందున, హెలికాప్టర్లు అందుబాటు అయితే, సెప్టెంబరు 15 నుండి యీ కార్యక్రమం అమలుచేయ తలపెట్టినట్లు ఆయన చెప్పడించారు. (వి. వి.)

రేడియో

బుధవారం, సెప్టెంబరు 12

ఈ 1884, భాద్రపద 21

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-35 హైం. 5; 6-55 ప్రసార తరంగిణి; 7-0 తె. వా; 7-15 సంగీత శిక్షణ; 7-30 హైం. ఎ; వలె; 8-0 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 సమాప్తి.

మధ్యాహ్నం: 11-30 రాష్ట్ర గానము; 11-40 హైం. ఎ. 5; 12-10 జానపద గేయాలు; 12-30 కార్మికులకు; 1-0 హైం.ఎ.5; 1-50 తె. వా; 2-0 వాతావరణ సూచన, సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం.వా; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 బొమ్మరిల్లు పాటలు: సంగీతం: రవి; పాడినవారు: బాలసరస్వతి బృందం; 7-45 లలిత సంగీతం: ప్రఖ్యాత ఆంజనేయశాస్త్రి; 8-0 హైం ఎ 5; 8-30 ఎ. వి. ఆర్. వాద్యబృందం; 9-0 ఆం.వా; 9-15 లలిత సంగీతం; 10-30 వాతావరణ సూచన, సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాత్; 6-35 భక్తిరంజని; 6-55 కార్యక్రమ వివరణ; 7-0 తె. వా; 7-15 వి. 5; 8-0 ఆం.వా; 8-15 హిం.వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ చంద్రకాన్స్ 8-45 సమాప్తి.

మధ్యాహ్నం: 11-40 పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ); 12-30 వి. 5; 1-0 మహిళా సమాజం: 1-30 మానిక్ రావ్ రాయమాల్ కర్; ఖయాల్; 1-50 తె. వా; 2-0 హైం. వలె; 2-10 ఉ.వా; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 7-0 తె.వా; 7-15 ఆదాన్ ప్రదాన్ మలయాళం కా వైస్లవ్ సాహిత్య ఉదాహరణాత్మక ప్రసంగము (హిం); 7-30 శోలలు కోకిసపాటలు; 8-0 హాయిజ్యం (నాటిక) రచన: దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి; 8-40 మహారాజపురం-విశ్వనాథ అయ్యర్ 9-0 ఆం. వా; 9-15 ఉ.వా; 9-45 సుగం సంగీత్; 10-0 మానిక్ రావ్ రాయ మూర్ కర్: ఖయాల్; 10-30 వాతావరణ సూచన, సమాప్తి.

హైదరాబాద్ - బి

60.12 మీ (4990 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 హైం. ఎ. వలె; 7-45 సమాప్తి.

8-0 హైం. ఎ. వలె; 8.45 సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్జ్)

మధ్యాహ్నం: 11-40 హైం. ఎ. వలె; 12-30 హైం. ఎ. వలె; 2-0 వాతావరణ సూచన; డి. సరోజ; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-0 హైం. ఎ వలె; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా. 7-15 గ్రామస్థులకు; 7-30 హైం ఎ వలె; 9-15 శాస్త్రీయ సంగీతం; 9-30 హైం. ఎ. వలె; 10-30 వాతావరణ సూచన సమాప్తి.

మద్రాస్ - బి

211.8 మీ (1420 కిలోహెర్జ్)

60.98 మీ (4920 కిలోహెర్జ్)

ఉదయం: 7-0 తె. వా; 7-15 వార్తాగోష్ఠి; 8-0 ఆం. వా; 8-15 సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు (తమిళం); 1-0 కదంబం; 1-30 ఆం.వా; 1-40 గీతమంజరి; 1-50 తె. వా; 2-0 మధురగీతం; 2-40 సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం); 6-0 ఆం. వా; 6-15 కార్యక్రమ వివరణ (తమి); 6-20 కదంబం; 7-0 తె. వా; 7-15 బృందగానం: 7-30 ద్విజావంతి, రాగ విధిక్కుల: టి. ఎల్. వెంకటరామ అయ్యర్; 7-45 మహారాజ కవులు: రఘునాథరాయలు (సంగీత; జలయాత్ర: దక్షిణీనాథశాస్త్రి; [illegible] వలె; 9-0 ఆం.వా; 9-45 [illegible] సంగీతం; 10-30 సమాప్తి.

గోళ్లూడగొట్టి వసూలుచేసిన తర్వాత 'శిస్తు రెమిషన్'

నరసన్నపేట తాలూకాపై ప్రభుత్వం 'దయ'!

క్షామ ప్రాంతంగా ప్రకటించాలని తాలూకా కమ్యూనిస్టునాయకునిప్రకటన

నరసన్నపేట, సెప్టెంబరు 6

శ్రీకాకుళంజిల్లా నరసన్నపేట తాలూకాకమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ మామిడి అప్పలనాయుడు గారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"శ్రీకాకుళంజిల్లా నరసన్నపేట తాలూకాలో సుమారు రెండు నెలల నుండి వర్షములేదు. ఎండలు మండిపోతున్నవి. తాలూకా మొత్తముపై మూడింట రెండువంతుల మెట్టప్రాంతములో వరి వూడ్పులు యింతవరకూ పూర్తిగా జరుగనేలేదు. చెట్టులు నీరు లేక ఎండిపోతున్నవి. నారుమడులు పూర్తిగా మాడిపోయినవి. గతసంవత్సరముకూడా యీ ప్రాంతములో వరి వూడ్పులు జరుగకేలేదు. ఏకడనో వూడ్పులు జరిగినా కంతంటకూడా చేతికి రాలేదు.

ఇటీవలప్రత్యేకడిస్టర్బెన్సుపేపిబకాయిల పేరిట భూమిశిస్తులు వసూలు చేయటంలో మరీ దారుణముగా వ్యవహరించారు. అనేకపోట్లైతులు శిస్తులు కట్టినట్లు రశీదులు చూపినప్పటికీ ఏ మాత్రమూ అంగీకరింపక తహసీల్దారుతో సహా వసూలు చేశారు. బ్రతిమాలుకున్నా వినకజప్తులు చేసిన బండ్లు సుమారు రెండు నెలల నుండి యీనాటివరకూతాలూకా కాఛీసు ఆవరణలోవున్నాయంటే, తహసీల్దారు బండ్లను వేలముకూడా చేయలేకపోయారంటే, యీ వసూళ్ళు ఎంత అన్యాయమో అర్థమవుతుంది. దీనిపై కొంతి నుండి రైతులు రశీదులుచూపి తహసీల్దారుకు దరఖాస్తులుకూడా పెట్టుకొన్నారు. రశీదులు తహసీల్దారు అంగీకరించికూడా యింతవరకూ ఎట్టి చర్యా తీసుకోలేదు.

దొంగతనం జరిగిన ఆరునెలలకు కుక్కా మొరిగినట్లు యీ ప్రాంతానికి ప్రభుత్వంవారు మొన్ననే శిస్తు రెమిషను ప్రకటించారు. అప్పులపాలైన శిస్తులు కట్టిన రైతులు యీ ప్రకటనకు కొంచెం సంతోషపడినా నా వెలిబుచ్చలేకపోయారు.

కూలి చేసుకొని జీవించే ప్రజలు పనులు లేక అప్పు అయినా పుట్టక యిండ్ల దోపిడీలకు కూడా సిద్ధపడుతున్నట్లు నరసన్నపేటకు వార్తలు వస్తున్నాయి. కనుక ప్రభుత్వమువారు ఏమాత్రమూ అశ్రద్ధచేయక, మూడు సంవత్సరములుండి వరుసగా సంటలు పాడౌతున్న యీ ప్రాంతాన్ని కరువు ప్రాంతముగా ప్రకటించి తగిన పద్ధతులలో ప్రజలను ఆదుకోవలసిందిగా కోరుచున్నాను"

"చైతన్య యుగం" పక్షపత్రిక

కరీంనగరం, సెప్టెంబరు 8

కరీంనగరంలో ఈమధ్య "చైతన్య యుగం" అను నూతన పక్షపత్రికకు ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా సారస్వత సభలు, జిల్లా గ్రంథాలయ కార్యకర్తల సమావేశం, జిల్లా రచయితల సమావేశాలు జరిగినవి. "చైతన్యయుగం" సంపాదకులు శ్రీ యం. వి. నరసింహారెడ్డిగారు స్వాగత వాక్యాలు చెప్పారు. పత్రికకు శ్రీ యం. రాంగోపాల్ రెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా రచయితల సంఘానికి శ్రీ యం. రాంగోపాలరెడ్డి (ఎం.ఎల్.వీ.) గారు అధ్యక్షులుగా, శ్రీ వాసమామిళ్ల జగన్నాథాచార్యులుగారు ఉపాధ్యక్షులుగా శ్రీ వి. వెంకట్రామారావుగారు కార్యదర్శిగా, శ్రీ యం వి. నరసింహారెడ్డి, శ్రీ చంద్రమౌళిగార్లు సహాయ కార్యదర్శులుగా ఎన్నికైనారు.

కార్మిక నాయకుడు శ్రీ కపర్ది రష్యా పయనం

ఏలూరు, సెప్టెంబరు 8

పశ్చిమగోదావరిజిల్లాలోని ప్రముఖ కార్మిక నాయకుడు, జిల్లాలోని ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ ప్రాంచి ఉపాధ్యక్షులు శ్రీ యమ్. వి. యస్. కపర్ది గారు ప్రపంచ ట్రేడ్ యూనియన్‌లసమాఖ్య యాజమాన్యమున రష్యాలో జరుగనున్న ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులకు వెళుతున్న సందర్భంలో తాడేపల్లిగూడెంలోనూ, ఏలూరులోనూ పిడ్కోర్లు సన్మానాలు జరిగాయి. ఏలూరులో శ్రీ ఆళ్ళపల్లి సూర్యనారాయణగారు శ్రీ కపర్ది గారి గౌరవార్థం తేనీటివిందు జేశారు. శ్రీ కపర్ది రష్యాలో 10 మాసాలు వుంటారని తెలుస్తుంది. (వి. వి.)

చిన్నాపురం కాలనీ యిళ్ళు పూర్తిగానందున యానాదుల అవస్థలు

పెడన, సెప్టెంబరు 5

కృష్ణాజిల్లా గూడూరు బ్లాకు చిన్నాపురం గ్రామంలో నెల్లూరు, గుంటూరు, కృష్ణాజిల్లాలో అక్కడక్కడ నుండి యానాదులను తీసుకొని వచ్చి కాలనీ యేర్పాటు చేస్తున్నారు.

ఈ కాలనీలో వున్నవారికి యిళ్ళుతోపాటు యిచ్చిన (మిసిలేనియస్) బంజరులో కొండేసి ఎకరాలు అంతకు కొంచెం హెచ్చు తగ్గుగా, భూములకు పట్టాలుకూడా యిచ్చారు. ప్రారంభోత్సవ సందర్భంలో పెద్దకొంత మందికి కిలెర్లు పట్టాలు అందజేశారు.

ఈ కాలనీలో 91 యిళ్ళు మంజూరు కాబడ్డాయి. ఒక్కొక్క యింటికి ప్రభుత్వం రు. 500 లు యిస్తుంది. యిల్లు పొందే వ్యక్తి రు. 270 శ్రమద్వారా చెయ్యాలి.

యానాదులంతా చాలా శ్రమచేశారు. తమకు చేర్కొన్న మొత్తానికి మించికూడా శ్రమచేశారు. ఇటుక తీశారు. కాల్చారు. ఇప్పుడేడలు కట్టుటలో శ్రమచేశారు. ఇప్పటికి 76 యిళ్ళ గోడలు తయారయినాయి. 15 ఇళ్లకు పునాదులు వేయబడ్డాయి. కాని డబ్బు దగ్గర పడిపోవటంవున్నారు. ఈ పునాదులమీద గోడలు వేసేవరకు, మొత్తం యిళ్లకు కప్పు దులాగ వేయాలనే సమస్య, దర్వాజాలకు తలుపులు, కిటికీలకు బల్లలు, గోడలకు ప్లాస్టింగు సమస్యలు ఎదుర్కొంటున్నాయి.

ఇప్పటమున్న డబ్బు యీ పనులకు, యేవిధంగాను సరిపోదనుకొంటున్నట్లు తెలుస్తుంది. నిట్టాడి పెట్టే వాసాలువేసే తాటాకులతో కప్పినా డబ్బు సరిపోదని తెలుస్తోంది.

ఇటీవల ప్రభుత్వ నిపుణులొకరు సలహాయిచ్చిన ప్రకారం మూసకట్టి దానిమీద ఆర్.సి.సి. సిమెంటు వేయడమే మంచిదనీ, నాల్గు అంగుళాల దూరంలో పడుగుపేసి వేసి దానిమీద యిటుకరాళ్ళు బల్లపరుపు నేయించేశారట. ప్రయోగాత్మకంగా ఒక యింటికి వేసిన యీ కప్పుకు ఒక నెల తరువాత, మూసపూడియగా ఆనాటి రాత్రి ఆకస్మికవాపోయిందట. అప్పుడు శాస్త్రప్రమాదాలు జరుగలేదు. ఇదివరిగిన తర్వాత భయపడిన యానాదులు యిప్పుడు ఎండకే వానకే ఆగోడల్లోను, బయటవుంటున్నారు.

ఇక భూమిసంగతి ప్రతివారు రు. 20 లు పెట్టి నాటుకొని, రు. 7 రూపాయిలు యిచ్చి దుక్కిచేయించి గట్లు, కన్నాలు, పొరదమ్ము చేసుకొని నాట్లువేశారు. పర్రభూములలో ఎరువు లేకుండా నాట్లు వేయడం వల్ల, దుక్కి సరిగా లేకపోవడం వల్ల ఆ నిలబడి యున్నది. ఇందువల్ల చాలా యిబ్బందులకు గురిశారవలసి వస్తున్నది.

కాలనీలో రిక్షా వగైరా పిడ్బ్లుడి వారు చేస్తారని లేబుడి పార్టుమెంటువారు అంటారు. పిడ్బ్లుడి వారు ఈ విషయంలో శ్రద్ధతీసుకోరు. చేయించరు. పైగా వారు కిటికీలు బాగుచేయుటకు పూనుకొని కొన్ని చేసి అసంపూర్తిగా వదలివేశారు.

నిర్వాలకు కాలనీఅంతా నీటితో నిండియున్నది. మునుగుదొడ్లు సరిఅయిన పరిస్థితిలో లేనందున జబ్బులువచ్చే పరిస్థితికూడా ఏర్పడింది. లేబరు డిపార్టుమెంటు వారైనా ఈ విషయంలో వెంటనే పూనుకొని పనిచేయవలసి యున్నది. (వి. వి.)

"గిరి" సర్వింగ్ హోమ్

విజయవాడ, సెప్టెంబరు 10

(ప్రముఖ శస్త్రవైద్యులు శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావుగారు, డాక్టరు పి. శేషగిరిరావుగారు నూతనంగా పెట్టిన "గిరి సర్వింగ్ హోమ్"కు నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

గవర్నరు పేటలోని రామామాన్ పార్కు దగ్గర యీ కొత్త ఆస్పత్రిని ఏర్పాటు చేశారు.

ఈ ప్రారంభోత్సవానికి పట్టణంలోని అనేకమంది డాక్టర్లు, ప్రముఖులు హాజరయ్యారు.

ఆకాశవాణి సంగీత పోటీలు

విజయవాడ, సెప్టెంబరు 8

విజయవాడ ఆకాశవాణి కేంద్రంవారు యీ నెల 4, 5 తేదీలలో ప్రాథమిక సంగీత పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 44 మంది పాల్గొన్నారు.

ముద్రాసులోజరిగే అంతిమ పోటీల్లో పాల్గొనటానికి యీ క్రిందివారు ఎన్నికైనారు.

1. పి. పూర్ణచంద్రరావు (హైదరాబాద్, బాలురు - క్లాసికల్ కర్ణాటక గాత్ర సంగీతం.)

2. కుమారి వి రాజేశ్వరి (గుంటూరు బాలికలు - క్లాసికల్ కర్ణాటక గాత్ర సంగీతం.)

3. శ్రీమతి పద్మ శారద (విజయవాడ - వీణ - క్లాసికల్ కాయిద్య సంగీతం.)

4. శ్రీ తంపిళ్ళ సూర్యనారాయణ (శివరాంపురం - సూర్యారావుపేట తాలూకా - హార్మోనిస్ట్ - క్లాసికల్ కర్ణాటక వాయిద్య సంగీతం.)

5. (కొవ్విడి సీతారాం (విజయవాడ - మృదంగం - క్లాసికల్ కర్ణాటక వాయిద్య సంగీతం.)

6. యస్. పి. రంగాచార్యులు (విజయవాడ - బాలురు - కర్ణాటక సుగమ సంగీతం.)

7. కుమారి బి. సీతామహాలక్ష్మి (రాజమండ్రి - బాలికలు - కర్ణాటక సుగమ సంగీతం).

విజయవాడ విశేషాలు

ప్రథమ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ రేట్ పేయర్ల మహాసభ

విజయవాడ, సెప్టెంబరు 8

ప్రథమ ఆంధ్రప్రదేశ్ మున్సిపలు రేటుపేయర్ల మహాసభ విజయవాడలో సెప్టెంబరు 15,16 తేదీలలో జరుగుతుంది. సెప్టెంబరు 15 న ఉదయం ఆంధ్ర మున్సిపాలిటీలమంత్రి శ్రీ ఆళపాటి వెంకట్రామయ్యగారు సభను ప్రారంభిస్తారు. మహాసభకు శ్రీ పడిపల్లి వెంకటలక్ష్మీ నరసింహారావు (గుంటూరు) గారు అధ్యక్షతవహిస్తారు.

మహాసభలో మున్సిపల్ రేటు పేయర్ల సమస్యలు, మున్సిపల్ చట్ట సవరణలు గురించి చర్చించి బదులుతుంది. ప్రదేశ్ మున్సిపల్ రేటు పేయర్ల సంఘము కూడా ఏర్పాటుబడుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లోని మున్సిపలు సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కౌన్సిలర్లు, రేటు పేయర్లు ప్రతినిధులుగా మహాసభలో పాల్గొనవచ్చును. ప్రతినిధి రుసుము రు. 5 లు. రుసుము చెల్లించిన ప్రతినిధులకు 2 భోజనాలు భోజనము, వసతి, ఉచితంగా ఏర్పాటు చేయబడుతుంది.

కార్య వివిధ మున్సిపల్ పట్టణముల నుంచి విస్తారగా ప్రతినిధులు పాల్గొనవలెనని ఆహ్వానసంఘ ఉపాధ్యక్షులు శ్రీ మల్లల శ్రీరామమూర్తిగారు కోరుతున్నారు. (ఫోను నెం. 594)

కన్నడ సేవాసంఘ వార్షికోత్సవం

విజయవాడ, సెప్టెంబరు 10

కన్నడ సేవా సంఘం తొమ్మిదవ వార్షికోత్సవం నిన్న సాయంత్రం మహామహోపాధ్యాయులు శ్రీ కె. నరసింగరావుగారు సభకు అధ్యక్షతవహించారు.

సంఘ కార్యదర్శి డాక్టర్ పి. వి. ఆచారిగారు నివేదిక సమర్పించారు.

శ్రీ కె. పుట్టన్నభట్ గారు సంఘ భవన నిధికి నూరురూపాయలు ధర్మం యిచ్చారు.

తర్వాతి కుమారి శీలారావు భరతనాట్యం ప్రదర్శించింది.

శ్రీ ఎం. రామకృష్ణారావుగారు సమర్పణ జేశారు.

నూతన సంవత్సరానికి యీ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: శ్రీ పి. జి. పాండ్ బాగ్, ఉపాధ్యక్షులు: శ్రీ కె. వి. గోపాలరావు, శ్రీ యం. యస్. భట్, కోశాధికారి శ్రీ హెచ్. టి. వాసుదేవరావు, కార్యదర్శులు: శ్రీ వి. కె. అనంతమూర్తి, డాక్టర్ పి. వి. ఆచార్, శ్రీ యులుసు డాక్టర్ పి. రామకృష్ణరావు; యం. కమలాకరరావు, డి. కృష్ణమూర్తి, ఆర్. పి. హెచ్, యల్. పద్మనాభి శాస్త్రి గార్లు కార్యవర్గ సభ్యులు.

లేబర్ కాలనీ నివాసుల అవస్థలు

విజయవాడ, సెప్టెంబరు 10

విజయవాడ లేబరు కాలనీ విషయం: లేబరు డిపార్టుమెంటు పై అధికారులకు ఎన్ని పర్యాయములు తెలియపరచుచున్నప్పటికి వారు ఇక్కడ సమస్యలు చేయుంటలేదు. కమిషనరు ఆఫీసు నుండి కూడా సరిఅయిన పరిస్థితిని కలుగ చేయడం లేదు. వర్షములవల్ల యిండ్లు తడుస్తున్నవి. ఈ విషయం చాలా పర్యాయములు తెలియపరచుచున్నా ఎవరూ శ్రద్ధతీసుకోవడంలేదు.

మూసుకొని టాంకు ప్రదేశి నేడు సరిఅయిన పద్ధతిలో లేదు. పనిచేయకపోవుట వల్ల తుమ్మలకొత్తలోని నీరు నిలబడి యున్నది. ఇందువల్ల చాలా యిబ్బందులకు గురిశారవలసి వస్తున్నది.

కాలనీలో రిక్షా వగైరా పిడ్బ్లుడి వారు చేస్తారని లేబరు డిపార్టుమెంటువారు అంటారు. పిడ్బ్లుడి వారు ఈ విషయంలో శ్రద్ధతీసుకోరు. చేయించరు. పైగా వారు కిటికీలు బాగుచేయుటకు పూనుకొని కొన్ని చేసి అసంపూర్తిగా వదలివేశారు.

నిర్వాలకు కాలనీఅంతా నీటితో నిండియున్నది. మునుగుదొడ్లు సరిఅయిన పరిస్థితిలో లేనందున జబ్బులువచ్చే పరిస్థితికూడా ఏర్పడింది. లేబరు డిపార్టుమెంటు వారైనా ఈ విషయంలో వెంటనే పూనుకొని పనిచేయవలసి యున్నది.

గృహం, ఉద్యోగం సమన్వయం

(మూడో పేజీ తరువాయి)

జాతి భవిష్యత్తుకు ఎంతో నష్టం కలుగుతుంది. ఒక వ్యక్తిని డాక్టరుగానో, యింజినీరుగానో తయారు చేయడానికి ప్రభుత్వం తన ఖజానాలోనుండి కొన్ని వేలు ఖర్చు పెడుతున్నది. అన్ని సంవత్సరాలు చదివి డాక్టరయిన తరువాత, ఆ వృత్తిని నిర్వహించకపోయినట్లయితే నష్టపడే దెవరు? ప్రభుత్వం. ఆదిగంగా దేశమున్నూ, చివరకు ఈ తెలుగుకొన్న డిగ్రీ ఎందుకు ఉపయోగపడుతున్నదంటే అంతకన్న ఎక్కువ చదువుకొన్న ఒక పురుషుని కొన్ని వేలు కట్నమిచ్చి వివాహమాడి, "మా ఆబిడకూడ ఒక డాక్టరండీ అనో, గ్రాడ్యుయేటండీ" అనో చెప్పుకోడానికన్నే, అలంకార ప్రాయంగా వీరు ప్రక్కన రెండు లేక నాలుగక్షరాలు తగిలించుకోడానికన్నే!

విద్యావతులైన స్త్రీల దృక్పథం మారాలి

కనుక విద్యావంతులయిన స్త్రీలు తమ దృష్టిభాన్ని మార్చుకోవాలి. గృహమే సర్వం అనే లక్ష్యంనుండి, గృహం, ఉద్యోగం, సంఘీయ కార్యక్రమాలు, అన్నీ కలిసి మనే జీవితధ్యేయం అనే దృక్పథం అలవాటుచేసికోవాలి. ఈ మూడింటిని సమన్వయపరచుకొని జీవితం గడుపుటకు పథకాన్ని రూపొందించడం నేర్చుకోవాలి. ఈ మూడింటిలోనూ, నిర్లక్ష్యం చేయవలసిన సమస్య ఏదీకాదు అనే ఆలోచన పెంపొందించుకోవాలి. ఈ కార్యక్రమాలన్నీ మానవ విజ్ఞానికి, వ్యక్తివికాసానికి, జాతిపురోభివృద్ధికి అత్యవసరం అనే విషయం గుర్తించాలి. ఒక వ్యక్తి విశాల హృదయం గలవాడుగా పరిణతి చెందాలంటే బహుముఖ కార్యక్రమాలలో పాల్గొనడం అవసరం. అలాగే, మహిళలుకూడా.

లేనిఎడల పైకథలో వర్ణించినట్లు "భర్త ఇంటిపనులు చేస్తున్నాడని బాధపడేభార్య, కిక్కిటిల్లిపోతున్న పిల్లకు పాలయినా పట్టనీడదా" అని సుక్కుసే పనితె, "మా మహారాజుని వినాకేయిటి"అని అర్థంలేని అభిప్రాయాలు అహంకారాన్ని ప్రదర్శించి, పసిపిల్లకు పాలయినాపట్ట నిరాకరించే భర్తలాంటివారు తయారవుతారు. స్వర్గధామంగా తయారుచేసికోవలసిన సంసారాన్ని నరకంగా మార్చడం జరుగుతుంది. ఈ అవాంఛనీయ పరిణామానికి ఈ తరం యువతీ యువకులు బాధ్యులు కాకూడదు.

మొక్కలు కాస్తా చచ్చిపోయాయి. ఇప్పుడు ఆ చేలలో కలుపు తీసేపని లేదు. కోసేపని లేదంటున్నారు.

వీరు ఇంతకుముందు యేదో కూలీ పనులు చేసుకొని బ్రతికారు. ఇప్పుడు పనులులేవు. వీరికి యీ ప్రాంతంలో అప్పుదొరకదు. అందువల్ల కొంతమంది వరుసగా పస్తులుంటున్నారని తెలుస్తోంది.

ప్రభుత్వం వెంటనే యానాదుల పరిస్థితి విచారణ చేయించి, యేదైనా సదుపాయం కల్గించాల్సి వుంది. ఇల్లిమీద కప్పు ఎలాచేయించితే ఇప్పుడున్న డబ్బు సరిపడుతుందో ఆలోచించాలనీ, యింకా కొంత తక్కువైతే, ప్రభుత్వమే భరించి - పక్కాయిళ్లు తయారుచేయించాలనీ వీరు కోరుకున్నారు. తమ భూములన్నీ కలిపి సమిష్టి వ్యవసాయం పెట్టించి భూములు అమరకంచేసి, ప్రభుత్వమే వ్యవసాయం పెట్టుబడి పెట్టించి భూములు పంటసుఖానికి తిరిగాక నిదానంగా అడబ్బు నుండి రాబట్టుకొంటే బాగుంటుందని కూడా అభిప్రాయ పడుతున్నట్లు తెలుస్తున్నది. (వి. వి.)

సభలు - సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ మునిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తృతీయ వార్షిక మహాసభ ఈనెల 11, 12 తేదీలలో తేనాలి టౌన్ హిస్టర్ ప్యాలెస్‌లో మునిసిపల్ పరిపాలనాశాఖామంత్రి శ్రీ ఆళపాటి వెంకట్రామయ్య అధ్యక్షతను జరుగుతుంది. మహాసభను ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభిస్తారు. ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.వో.ల సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములుకూడ సభలో పాల్గొంటారు.

కేంద్ర పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటులో పనిచేస్తున్న భవన నిర్మాణ నిపుణులకు కేంద్ర గృహనిర్మాణ మంత్రిత్వశాఖ వారు కొత్త తీరుల స్కేళ్ళను ఆమోదించారు.

ఏవసతులూలేని ఉపాధ్యాయ ప్రాతిపదిక శిక్షణ పాఠశాల

మహబూబ్‌నగరు, సెప్టెంబరు 8

మహబూబ్‌నగరజిల్లా కేంద్రంలో మెట్టుగడ్డపై ఉపాధ్యాయ ప్రాతిపదిక శిక్షణపాఠశాలలోని ఉపాధ్యాయులు పాఠశాలలో ఏ వసతులూ లేక చాలా యిబ్బంది పడుతున్నారు.

పాఠశాలలో 200 మంది ఉపాధ్యాయులున్నారు. నందమందికి మాత్రం స్థలం సరిపోతుంది.

ఈ కష్టపరిస్థితిలోకూడు యింటరవరకు విద్యార్థిక్షేత్ర పరిధరా జేయలేదు. ఇంజ్లను వైరింగ్ అయి రెండు సంవత్సరాలు కావచ్చినా కరెంటు సప్లయి చేయలేదు. నీటిసౌకర్యంకూడలేదు. మంచినీటి బావికి ఆయిల్ ఇంజన్ పంపు బిగటంలేదు. దాన్ని రిపేరు చేయించక అనేక మాసాలు గడచినవి. ఉపాధ్యాయులే స్వయంగా తెచ్చుకొని నీళ్ళు త్రాగడానికివంటకుమాత్రమే సరిపోతుంది. స్నానాలకు చాలా చిక్కులు. ప్రక్కచేలో వున్న భావులకు రైతులు రానివ్వరు. భోజన ఏర్పాట్లు కూడా సరిగా లేవు. ఉదయం 10 గంటలకు భోజనం చేస్తే మళ్ళీ రాత్రి 8½ గంటలకు లేక 10 గంటల వరకు ఎదురు చూస్తుండాలి. భోజనశాలలో కూర్చుండడానికి చోటు చాలదు.

ఈ ప్రదేశం నగరానికి దూరంగా ఉంది. రేళ్ళు, టక్కెలు లేవడ ఎక్కువ. చీకటి పడిన తర్వాత బయటికి రావాలంటే చాల భయం కలుగుతుంది.

చీరాల మున్సిపల్ కార్మిక సమావేశం

చీరాల, సెప్టెంబరు 6

ఆంధ్ర మున్సిపల్ లాబర్ యూనియన్ ఎంప్లాయీస్ యూనియన్ బ్రాంచి సర్వసభ్య సమావేశం ఆగస్టు 31 వ తేదీ శ్రీ గొట్టిపాటి ఆనందరావు అధ్యక్షతన జరిగింది.

మునిసిపల్ కార్మికులకు వెంటనే కాలనీ ఏర్పాటు చేయాలనీ, పట్టణాభివృద్ధి నిమిత్తిలో పనివారిని పెంచాలనీ, వెంటనే 30 మంది కార్మికులను నియమించాలనీ, కరువు పెరిగిన నిమిత్తి ప్రకారం కార్మికుల జీతాలు పెంచాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్ యూనియన్ మహాసభకు ప్రతినిధులను ఎన్నుకొన్నారు.

ఈ క్రిందివారితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ గొట్టిపాటి ఆనందరావు, ఉపాధ్యక్షులు శ్రీ కేవల్లి కోటిలింగం, ప్రధానకార్యదర్శి: శ్రీ గాజుల రామలింగయ్య, సహాయ కార్యదర్శి: శ్రీ కొప్పోలు అక్కయ్య, కోశాధికారి: శ్రీ డొక్కా పెద వెంకటయ్య, మరో 12మంది సభ్యులు.

తునిలో అఖిలపక్ష సమావేశం

తుని, సెప్టెంబరు 8

తూర్పు గోదావరి జిల్లా తునిలో సర్వోదయ నాయకులు శ్రీ గడ్డం సన్యాసిరావుగారి నాయకత్వాన మొన్న ప్రజాసోషలిస్టుపార్టీ కార్యాలయంలో ఆనవపు భూమిశిస్తును వ్యతిరేకించడానికి అఖిలపక్ష సమావేశం జరిగింది.

సమావేశంలో కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ ఇనుగంటి నారాయణరావు, రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ కాతా జనార్దనరావు, శ్రీ బీ పెట్టి కృష్ణమూర్తి, తాలూకా ప్రజాపార్టీ నాయకులు శ్రీ చిటిపీల బ్రహ్మదేవుడు, శ్రీ సిట్టిల అప్పారావు, పాయకరావుపేట శాసనసభ్యులు శ్రీ మండే పిచ్చయ్యగార్లు పాల్గొన్నారు.

నాయకులు ప్రసంగించిన పిమ్మట అధికసంఖ్యలకు, అధికధరలకు వ్యతిరేకంగా రైతుల్ని, అన్ని పార్టీలకు చెందిన ప్రజాశ్రేయోభిలాషుల్ని సత్యాగ్రహానికి సిద్ధపడవలసిందిగా తీర్మానించారు.

ఈ నెల 18 వ తేదీన తుని, యలమంచిలి తాలూకాల్లోని రైతాంగాన్ని సమీకరించి పెద్ద ప్రదర్శన, బహిరంగ సభ జరపాలనీ, యీ బహిరంగ సభకు తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగార్లను ఆహ్వానించాలనీ తీర్మానించారు.

మొగల్తూరు సభ తీర్మానం

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం తాలూకా మొగల్తూరులో సెప్టెంబరు 5 న జరిగిన బహిరంగ సభలో, అదనపు శిస్తు పన్నుల్ని ఉపసంహరించాలనీ, లేనిచో అదనపుశిస్తు న్యాయసమ్మతమైన కార్యాచరణకు పూనుకుంటామనీ ప్రతిజ్ఞ చేస్తూ తీర్మానించారు.

కొవ్వూరు తాలూకాలో దళప్రచారానికి నిర్ణయం

కొవ్వూరు, సెప్టెంబరు 1

పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, పాలుభూతి పరుల సమావేశం నిన్న మధ్యాహ్నం దొమ్మేరు లో శ్రీ పాతవ ప్రభాకరరావు అధ్యక్షతను జరిగింది.

వ్యవసాయదారులకత్తిడి హెచ్చుగా వున్నప్పటికీ 18 గ్రామాలనుండి 37 మంది హాజరయ్యారు. శ్రీ సంకు అప్పారావుగారు హైదరాబాదులో

'కమ్యూనిస్టు దేశాలన్నీ సర్వసమానమైనవి'

సర్వ స్వతంత్రమైనవని గూడా బల్గేరియా విప్లవ దినోత్సవ సభలో చెన్ యీ వివరణ

పెకింగ్, సెప్టెంబరు 9

కమ్యూనిస్టు దేశాలన్నీ సర్వసమానమైనవనీ, స్వతంత్రమైనవనీ చైనా ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన మార్షల్ చెన్ యీ గత రాత్రి నొక్కిచెప్పారు.

బల్గేరియా విప్లవ 18 వ వార్షికోత్సవ సభలో ప్రసంగించుతూ అన్నిరకమ్యూనిస్టు దేశాల ప్రాథమిక లక్ష్యమొకటేనని చెన్ యీ వివరించారు.

"కమ్యూనిస్టు దేశాలమధ్య సన్నిహిత సంబంధాలుంటాయి. పరస్పరం సహకారం అందజేసుకొంటాము. అదే సమయంలో అందరూ సమానులమే. అందరూ స్వతంత్రులమే," అని చెన్ యీ చెప్పారు.

"కమ్యూనిస్టు దేశాల మధ్య సంబంధాలను నిర్ణయించే ఉమ్మడి సూత్రాలకు అన్ని దేశాలకట్టుబడి వ్యవహరించాలి. ఆ విధంగా సోషలిస్టు శిబిర ఐక్యతనుపటుతరం చేసి కాపాడుకోవాలి.

"ఈ ఉమ్మడి సూత్రాలను వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించినా సోషలిస్టు దేశాల ప్రజలు ఒప్పుకోరు" అని చెన్ యీ తన ప్రసంగంలో అన్నారు.

జాతీయ సమైక్యతపై మహాతాకమిటీ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9

"జాతీయ సమైక్యతి మతతత్వ నిర్మూలన" సంఘం నేడు రాజకీయ పార్టీలనాయకులతోను, విద్యావేత్తలతోను, ప్రముఖ వ్యక్తులతో చర్చలు ముగించింది. ఈ కమిటికి శ్రీ అశోక్ మెహతా అధ్యక్షుడు.

మరలకమిటీ అక్టోబరు 30 వ తేదీన ఇక్కడ సమావేశమవుతుంది. అప్పటికి ఈ కమిటీ తన సిఫార్సులు రూపొందించి ఒక ముసాయిదాని వేదికను తయారుచేస్తుంది. ఈని వేదికను సవరణలు ఆధారికి జాతీయ సమైక్యతా సమితికి సమర్పిస్తారు. నేటి సమావేశంలో మతతత్వంపై శ్రీయుతులు రాజకుమారి అమృత్ కౌర్, వి. జి. దేశపాండే, ఎస్. జి. కైసిల్ వాల్ లు తమ అభిప్రాయాలను వెల్లడించారు. హిందూ మహాసభకు చెందిన శ్రీ దేశపాండే కులమతపార్టీలను రద్దుచేయడం వల్ల జాతీయ సమైక్యత ఏర్పడదని వాదించారు.

శ్రీమతి రాజకుమారి అమృత్ కౌర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సిద్ధి పూర్వం కన్నా దేశం నేడే ఎక్కువ అనైక్యంగా వుందన్నారు. ఈ పరిస్థితికి నాయకులదే బాధ్యత అని విమర్శించారు. భారత దేశానికి పార్టీ ప్రభుత్వం పనికిరాదన్నారు. పార్టీ ప్రభుత్వం దేశాన్ని ఐక్యం చేసేదిపోయి, విచ్ఛిన్నం చేసేదన్నారు. భాషా రాష్ట్రాల ఏర్పాటు కూడా సమైక్యతకు దోహదం చేయలేదన్నారు.

తుళ్ళూరు ప్రాంత కమ్యూనిస్టు సమావేశం

తుళ్ళూరు సెప్టెంబరు 1

అదనపుశిక్షణ చట్ట వ్యతిరేక కాంబోళ్ల సందర్భంలో గుంటూరు జిల్లా తుళ్ళూరు ప్రాంత కమ్యూనిస్టుపార్టీ సభ్యుల - పానుధూతిపరుల సమావేశం నిన్న మధ్యాహ్నం తుళ్ళూరు గ్రామంలో జరిగింది. శ్రీ కొమ్మనేని అప్పారావుగారు సమావేశానికి అధ్యక్షతి వహించారు. 50 మంది హాజరయ్యారు.

తాడికొండ జిల్లా కమ్యూనిస్టు కమిటీ సభ్యులు శ్రీ తాపిసేని రాఘవయ్యగారు జిల్లా సమావేశంలో తీసుకున్న కార్యక్రమాన్ని వివరించారు. అదనపు శిక్షు చట్టం రైతులకు ఏ విధంగా హానికరమో తెలిపారు.

వివిధ గ్రామాలనుండి వచ్చిన సభ్యులు తమ తమ గ్రామాలలో ప్రజలు పార్టీ భేదాలతో నిమిత్తం లేకుండా ఈ చట్టంపై నిరసనభావం కలిగిఉన్నారని తెలియజేశారు.

ఈ సమావేశంలో శ్రీయుతులు వానిరెడ్డి సత్యనారాయణ, గుర్జపూడి శేషయ్యగారు మాట్లాడారు. తర్వాత ఆందోళన ప్రచార కార్యక్రమం నిర్ణయించుకోబడింది.

మైసూర్‌లో వినోదపు పన్నుపై సర్చార్జి

బెంగుళూరు, సెప్టెంబరు 8

మైసూరుశాసనసభ నేడు వినోదపు పన్ను (సర్చార్జి) బిల్లును ఆమోదించింది. ఈ బిల్లు ప్రకారం వినోదపు పన్నుపై 25 శాతం సర్చార్జి విధించేందుకు ప్రభుత్వానికి అధికారం దఖలుపడుతుంది.

సెప్టెంబరు ఒకటవ తేదీనుండి గానీ అక్టోబరు ఒకటవ తేదీనుండి సర్చార్జి విధించాలనే సవరణకూడా శాసనసభ అంగీకరించింది.

2 వేల మందితో ఉమ్మడిమార్కెట్ వ్యతిరేక సభ

లండన్, సెప్టెంబరు 9

యూరోప్ కామన్ మార్కెట్టుని వ్యతిరేకిస్తూ లండన్‌లో రెండువేల మందికిపైగా నేడొక సభ జరిపారు. కామన్ మార్కెట్టులో బ్రిటన్ చేరడానికి కామన్వెల్త్ ప్రభావులు సమతింపకూడదని ఒక తీర్మానాన్ని ఈ రెండువేలమంచి ముక్తకంఠంతో ఆమోదించారు. కామన్ మార్కెట్టులో బ్రిటన్‌ని చేర్చాలనుకోవడం ఒక రాజకీయ పన్నాగమనీ, దీనికి తాము పూర్తిగా వ్యతిరేకులమనీ ఈ తీర్మానంలో తెలిపారు.

"ఫుట్ గామి బ్రిటన్" అనే సంస్థ ఆధ్వర్యాన ఈ సభ జరిగింది.

సిరియా - ఫ్రాన్స్ దౌత్య సంబంధాలు

పారిస్, సెప్టెంబరు 9

ఫ్రాన్స్, సిరియా దేశాలు పరస్పరం దౌత్య సంబంధాలను తిరిగి నెలకొల్పుకున్నాయని ఫ్రెంచి విదేశాంగశాఖ నేడు ప్రకటించింది. సిరియా ఈజిప్టులో కలిసిపోయి ఐక్య అరబ్బు రిపబ్లిగ్‌గా ఏర్పడిన తరువాత, ఇతర దేశాలతో సిరియాకు ప్రత్యేక దౌత్య సంబంధాలు అంటూ లేకుండా పోయాయి.

ఆల్జీర్స్‌లో జాతీయ ప్రజా సైనిక దళాల ప్రవేశం

ఆల్జీర్స్, సెప్టెంబరు 9

ఆల్జీరియా జాతీయ ప్రజా సైన్యం నేడు ఆల్జీరియాలో ప్రవేశించింది.

రాజధాని ఇదివరకు తమ వశంలో వుంచుకొన్న స్థానిక గెరిల్లా నాయకులను రాజకీయ బ్యూరోలో అధికారాన్ని అన్ని వర్గాలవారూ అంగీకరిస్తున్నారని ధృవపడింది.

ఆల్జీరియా జాతీయ ప్రజా సైన్యాధ్యక్షుడు కర్నల్ హౌరీ బౌమెడ్రీన్ నాయకత్వాన ఈ సైనిక దళాలు ఆల్జీర్స్‌లో ప్రవేశించాయి. ప్రజలు ఆనందపరవశులై వీరికి స్వాగతమిచ్చారు.

స్వతంత్ర ఆల్జీరియాలో కొత్త సైనిక విన్యాసాలు ఈ దళాలు పాల్గొంటాయని రాజకీయ బ్యూరోలో కార్యదర్శి మహమ్మద్ ఖిద్దర్ విలేకరులతో అన్నారు.

ఆల్జీరియా సంక్షోభం అంతరించినందుకు ప్రజల ఆనందం

బ్లిడా, సెప్టెంబరు 9

ఆల్జీరియాలో ప్రతిష్టంభన తొలగిపోయిందనీ, ఇదొక స్వాధీనమయిన విజయమనీ, ఆల్జీరియా నాయకుడు అహ్మద్ బెన్ బెల్లా, బ్లిడా అనే పట్టణ గత రాత్రి జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు. ఆ మాటలకు ఆనంద పరవశులయిన ప్రజలు వేడెక్కి సమీపానికి చేరుకోడానికి ప్రయత్నించడంతో సైన్ తీగలను త్రెంచేశారు. ఆ కారణంచేత ఆయన ప్రసంగం పూర్తిగా వినబడలేదు.

"1954 (ఆల్జీరియా స్వాతంత్ర్య పోరాటం ప్రారంభం) నుండి నిర్ణయించుకున్న లక్ష్యాలను సాధించగల మార్గాన్నే రాజకీయ బ్యూరో అనుసరిస్తున్నది. ఆ లక్ష్యాలను సాధించేవరకు అదే మార్గాన్ని అనుసరిస్తుంది"ని ఆయన అన్నారు.

"బెన్ బెల్లా వర్ధిల్లాలి అనే నినాదం ఇవ్వకండి. రాజకీయబ్యూరో వర్ధిల్లాలనే నినాదాన్ని మాత్రమే ఇవ్వండి" అని ఆయన ప్రజలకు హెచ్చరించారు.

కాసిమ్‌క్రిమ్‌ని ఉపప్రధానిగా తీసుకోడానికి సంసిద్ధత

ముందుముందు ఏర్పడబోయే మంత్రివర్గంలో, ఇంతవరకు తనకు తీవ్రంగా వ్యతిరేకించిన బెన్ కాసిమ్‌క్రిమ్‌ని ఉపప్రధానిగా తీసుకోడానికి తాను సిద్ధమని బెన్ బెల్లా ఒక ఇంటర్వ్యూలో అన్నట్లు ట్యూనస్ పత్రికలు ప్రకటించాయి.

బెన్ ఖెద్దా మంత్రివర్గంలో బెన్ బెల్లా, మహమ్మద్ ఖిద్దర్ లతోపాటు బెన్ కాసిమ్ క్రిమ్ కూడా ఒక ఉపప్రధానిగా ఉండేవారు. భవిష్యత్ మంత్రివర్గంలో కాసిమ్‌క్రిమ్ స్థానం సమస్య ఏమంత క్లిష్టమైనది కాదని, బెన్ బెల్లా ఈ ఇంటర్వ్యూలో అన్నారని ట్యూనస్ పత్రిక "కెయూనా ఆఫ్రికా" ప్రకటించింది.

హైదరాబాద్-విజయవాడ బస్సుకి ప్రమాదం

ఆరుగురికి గాయాలు

హైదరాబాద్, సెప్టెంబరు 9

హైదరాబాద్ నుండి ఈ నేల ఉదయం విజయవాడకు బయలుదేరిన ఆర్. టి. సి. బస్సు, ఇక్కడికి పదమూడు కిలోమీటర్ల దూరంలోవున్న అంబర్ పేటవద్ద ఒక లారీని ఢీకొందని, ఇక్కడికి వార్త అందింది. బస్సులో వున్న పదముగ్గురు ప్రయాణీకుల్లోనూ నలుగురికి గాట్టి గాయాలు తగిలాయి. బస్సు డ్రైవరూ, లారీ డ్రైవరూకూడా గాయపడ్డారు. వారిని హాస్పిటల్‌లో చేర్చారు.

నూతన విద్యా పథకాలపై టీచర్లతో సంప్రతించాలి

శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య ప్రభృతుల సన్మాన సభలో పలువురు డిమాండ్

మచిలీపట్నం, సెప్టెంబరు 9

విద్యా విధానంలో అమలు జరుపబూనుకొన్న నూతన పథకాలను, ఆ పథకాలు అమలు జరపవలసిన ఉపాధ్యాయులతో సంప్రతించకుండా తెలియాలుచేస్తే అని జనప్రదం కాలాలవని శాసనమండలికి ఉపాధ్యాయ ప్రతినిధులుగా ఎన్నికైనవారి గౌరవార్థం నేడొక్కడ జరిగిన సభలో ప్రసంగించిన వక్తలు ఉద్ఘాటించారు.

శాసనమండలికి ఉపాధ్యాయ ప్రతినిధులుగా ఎన్నికైన శ్రీయుతులు పి. శ్రీరామమూర్తి, చెన్నుపాటి లక్ష్మయ్య, కూర్మా చార్యులగార్లను సన్మానించుటకు విజయవాడ అధ్యాపక బృందం వారు ఈ సన్మానసభ ఏర్పాటుచేశారు.

వైస్ మిల్లర్ల సంఘం కార్యాలయంలో జరిగిన ఈ సభకు శాసనమండలి సభ్యుడు శ్రీ టి. యస్. రామారావుగారు అధ్యక్షతవహించారు.

సన్మాన సభలో శాసనమండలి సభ్యులు శ్రీ పింగళి రాజురామకృష్ణయ్య, స్థానిక కళాశాలల, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు సభలో పాల్గొన్నారు.

సన్మాన సంఘ అధ్యక్షులు శ్రీ వి. వి. కృష్ణారావుగారు అతిథులకు స్వాగతం చెప్పారు.

ఉపాధ్యక్షులు శ్రీ జి. ప్రసాదరావుగారు సన్మానపత్రం సమర్పించారు.

గాంధీజీ మునిసిపల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. రంగనాథంగారు విజ్ఞప్తిపత్రం సమర్పించారు.

ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. వి. కృష్ణమూర్తిగారు సభను ప్రారంభిస్తూ, ఉపాధ్యాయునికి తగిన జీవన భృతితోపాటు, సక్రమంగా పని చేయటానికి మంచి వాతావరణం ఏర్పరచాలనీ గౌరవస్థానంయివ్వాలనీ చెప్పారు. ఉపాధ్యాయులు తమ బాధ్యతలను గుర్తించి పనిచేయాలన్నారు.

శ్రీ ఎ. రాధాకృష్ణమూర్తి ప్రభృతులు ప్రసంగించిన అనంతరం సన్మానితులు ఉచితరీతిని సమాధానమిచ్చారు.

శ్రీ ఎ. రాధాకృష్ణమూర్తి ప్రసంగిస్తూ, ప్రభుత్వం విద్యావిధానంలో మార్పులు తేలటానికి పథకాలు తయారుచేసి ఉపాధ్యాయులమీద రుద్దుతోందనీ, అందువలన ఉపాధ్యాయుల్లో ఉత్సాహం లేకుండాపోతోందన్నారు. విద్యావిధానానికి సంబంధించిన పథకాలు ఉపాధ్యాయులతో సంప్రతించకుండా తయారుచేస్తే జయప్రదం కావన్నారు.

శ్రీ శంకరాజు రామకృష్ణయ్య ప్రసంగిస్తూ, ప్రాథమిక ఉపాధ్యాయులకుకూడా శాసనమండలిలో ప్రాతినిధ్యం ఉండాలన్నారు.

విద్యా విధానాన్ని రూపొందించడంలో అమలు జరపడంలో ఉపాధ్యాయుల పాత్రలేకుండాచేస్తే అవి అమలు జరగవన్నారు.

ప్రభుత్వం ఒక పథకాన్ని అమలు జరుపపూనుకొని, తర్వాత అందుకు కావాల్సిన లర్నీను ఉపాధ్యాయులకు యివ్వటానికి పూనుకుంటున్నదని తెలియజేశారు.

సమగ్రమైన విద్యాసదుపాయం రూపొందించవలసిన అవసరం ఉందనీ, అంతేగాని దేనికిదిగా విడదీసి విద్యా విధానంలో మార్పులు తేస్తే ఉపయోగం లేదన్నారు.

కేలవ నిబంధనలు, వృత్తి నిబంధనలు అన్ని బోట్ల ఒకే రకంగా ఉండటం శ్రేయస్కరమన్నారు.

శ్రీయుతులు కె. బసవేశ్వరరావు, టి. కృష్ణమూర్తి, యు. యస్. రామకృష్ణయ్య, సెంకటప్పయ్యశాస్త్రి, గుంటూరుజిల్లా టీచర్లు గిల్లు కాయదర్శి శ్రీ వి బాపయ్యగార్లు కూడా ప్రసంగించారు.

సన్మానితి సమాధానం చెబుతూ శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్యగారు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయులు సభ్యులుగా ఉన్నారని తెలియజేశారు.

భారత మహిళా జాతీయ సమాఖ్య నాల్గో మహాసభ

ఢిల్లీలో అక్టోబరు 12 నుండి 15 వరకూ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

భారత మహిళల జాతీయ సమాఖ్య నాలుగవ జాతీయ మహాసభ అక్టోబరు 12 నుండి 15 వ తేదీవరకూ యిక్కడ జరుగుతుంది.

స్త్రీలను ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను చర్చించి వాటికి పరిష్కార మార్గాలను ఈ మహాసభలో పరిశీలిందుతారు.

స్త్రీల విద్యా, ఉద్యోగాలు, సాంఘిక చట్టాలు, గృహిణుల సమస్యలు, శాంతి, నిరాయుధీకరణ మొదలుగాగల సమస్యలను గురించి ఈ మహాసభలో చర్చిందుతారు.

ఈ సమాఖ్య ఉపాధ్యక్షురాలు, పార్లమెంటు సభ్యురాలు అయిన శ్రీమతి రేణూ చక్రవర్తి ఈ మహాసభను గురించి నేడొక్కడ పత్రికా విలేకరులతో ముచ్చటించారూ పది సంవత్సరాలుగా పనిచేస్తున్న ఈ మహిళా సంస్థ తమకు అణచిపెట్టి వుంచే సాంఘిక చట్టాలనుండి, ఆచారాలనుండి స్త్రీలను పూర్తిగా విముక్తి చేసేందుకు కృషి చేస్తున్నదని వివరించారు.

నిరక్షరాస్యత, ఆర్థికంగా పరాధీనతపై ఆధారపడటం, ఇతర దురాచారాల మూలంగా వున్న శాసనాలను కూడా స్త్రీలు సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని ఆమె అన్నారు.

దేశంలో వున్న 45 మహిళా సంస్థలు ఈ మహిళా సమాఖ్యకు అనుబంధంబడి వున్నాయనీ, వీటన్నింటిలో కలిపి మొత్తం ఒక లక్షమందికూడా సభ్యులుంటారని ఆమె తెలిపారు.

తూర్పు బెర్లిన్‌లో ప్రధాన కార్యస్థానాన్ని కలిగివున్న అంతర్జాతీయ ప్రజాతంత్ర మహిళా సమాఖ్యను, ఆసియా, యూరోప్, ఆఫ్రికాల్లోని దాదాపు ఒక డజను మహిళా సంస్థలను తమ సౌహార్ద ప్రతినిధులను ఈ మహాసభకు పంపించవలసిందిగా కోరుతూ ఆహ్వానాలను పంపించామని శ్రీమతి రేణూ చక్రవర్తి తెలియజేశారు.

పంజాబు ముఖ్యమంత్రి సూచనకు బక్షీ వ్యతిరేకత

శ్రీనగర్, సెప్టెంబరు 9

పంజాబ్, కాశ్మీర్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌లను నాలుగింటినీ కలిపి ఒక పరిపాలనా ప్రాంతంగా ఏర్పరచాలని పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ చేసిన సూచనను కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాంమహమ్మద్, విద్యాశాఖమంత్రి జి. యస్. పాక్‌లు నిరాకరించారు.

ఈ ప్రతిపాదన ఆచరణ యోగ్యం కాదని బక్షీ అన్నారు. అయితే ఈ ప్రాంతంలో నివసిస్తున్న శిక్షణలు, భాషా ప్రాధాన్యతలూ, ఆర్థిక సంబంధాలనీ ఎదుర్కొనేందుకు ఈ రాష్ట్రాలన్నీ కలిసి సమష్టిగా కృషి చేయవలసిన అవసరమున్నదని ఆయన అన్నారు.

పంజాబు ముఖ్యమంత్రి ప్రతిపాదనను రాజస్థాన్ ముఖ్యమంత్రి కూడా వ్యతిరేకించారు.

పాకిస్తాన్‌లోని ప్రజాస్వామ్యానికి శ్రీ వినోబా ప్రశంస

కూరిగ్రామ్, (తూర్పుపాకిస్తాన్), సెప్టెంబరు 9

పాకిస్తాన్‌లో అయూబ్‌ఖాన్ ప్రవేశపెట్టిన ఆధార ప్రజాస్వామ్య (బేసిక్ డెమొక్రసీ) పద్ధతి, గ్రామీణ కార్మికుల పద్ధతులు సామ్యమానవుడిసంక్షేమం కోరకుపనిచేయగలవని ప్రస్తుతం అక్కడ పర్యటన చేస్తున్న భూదానోద్యమ నాయకుడు శ్రీ వినోబాభావే నేడు అన్నారు.

పక్కిగ్రామం నుండి నేడక్కడికి ఆయన వచ్చారు. స్థానిక బాలికలపాఠశాలలో ఆయనకుబహుమతి ఏర్పాటు జరిగింది. ఉదయంపూట శ్రీ వినోబాభావే కేవలం స్త్రీలను మాత్రమే చూస్తారట. అందువల్ల ఆయన సందేశం వినడానికి స్త్రీలే వచ్చారు.

రెండురోజులుకిందట రాణీగంజ్‌లో తన ప్రసంగం వినడానికి స్త్రీలు రానందుకు, అసంతృప్తి వ్యక్తంగా పురుషులే వచ్చినందుకు తన విచారం వెల్లడించారు.

బీహారులో శిస్తు హెచ్చింపు ప్రతిపాదన విరమణ:

కేంద్రం సూచన ఫలితంగా

పాట్నా, సెప్టెంబరు 9

బీహారులో భూమిశిస్తులు సూటికి 25 పాళ్లు పెంచాలనే ప్రతిపాదనను ప్రస్తుతానికి రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకొన్నదని తెలుస్తున్నది.

ఈ శిస్తు హెచ్చింపు సమస్యను కేంద్రప్రభుత్వం ప్రణాళికాసంఘం పరిశీలనకు పంపించి సంగువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఈనిర్ణయం చేసింది.

కాబట్టి మొదట అనుకొన్నట్టు ఇప్పుడు జరుగుతున్న శాసనసభ సమావేశంలో బీహారు భూమిశిస్తు సర్ ఛార్జి బిల్లును ప్రవేశపెట్టారు.

ఈ బిల్లుకు వ్యతిరేకంగా వచ్చేవారంలో రాష్ట్రశాసనసభియందు నిరసన తీర్మానాలు జరపాలని నిర్ణయించుకొని వుండినని.

లండన్‌లో అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శన

లండన్, సెప్టెంబరు 9

బ్రిటిష్ విమాన మంత్రిత్వశాఖ కార్యాలయం ఎదుట అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనలను లండన్‌లో నిన్నటి సభ్యుల శాంతిమిటీ నేడు ప్రారంభించింది.

ప్రదర్శనలు రెండు వారాలపాటు అంటే వచ్చేనెల 28వ తేదీవరకు జరుగుతాయి. ఆరోజు బహిరంగ సభ ఏర్పాటు చేస్తారు.

నుక్రుమా భవనం వద్ద పేలుడు

అక్రా, సెప్టెంబరు 9

ఘనా రిపబ్లిక్ అధ్యక్షుడు నుక్రుమా భవనంవద్ద నేడొక పెట్రోల్ పేలుడు జరిగింది. ఆగస్టు మొదటి తేదీన జరిగిన హత్యాప్రయత్నం నుండి క్షేమంగా బయటపడినందుకు నుక్రుమాను అభినందించేందుకు వేలాది ప్రజలు ఆ భవనంవద్ద గుమిగూడి ఉన్న సమయంలో ఇది జరిగింది. ఆగస్టు మొదటి తేదీన నుక్రుమా హత్యకై జరిగిన బాంబు ప్రమాదంలో ఆయన కేలాంటి ప్రమాదమూ జరగకపోయినా ఇతరులు కొంతమంది చనిపోయారు, మరికొందరు గాయపడ్డారు.

నేడు జరిగిన బాంబుపేలుడులో ఒక బాలిక చనిపోయిందనీ, ఆరేడు మంది గాయపడ్డారనీ, ఘనాలేకేయో అధికార ప్రకటనను ప్రసారం చేసింది.

11 ఏళ్ళ బాలిక అక్కడిక్కడే మరణించిందనీ, మరొక వ్యక్తి ఆసుపత్రిలో మరణించిందని ఎ. యఫ్ పి. వార్తా సంస్థ తెలియజేసింది. 68 మంది గాయపడ్డారని వారిలో 32 మంది ఆసుపత్రిలో చేర్చబడ్డారని తెలిసింది.

మందుల ఫ్యాక్టరీ

(1 వ పేజీ తరువాయి)

ఆలోచించవచ్చుననీ, వీన్ని విశాఖపట్నంలో స్థాపించాలని 1956 లో నిర్ణయించారన్నారు. వాస్తవమేనని అన్నారు.

ఆ మందులపరిశ్రమ, హైదరాబాదు వద్ద స్థాపింపబడనున్న భారీవిద్యుత్ పరిశ్రమ పరిశ్రమ ఈ రెంటి మూలంగా అక్షేత్ర అనుబంధ పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి అయ్యే అవకాశముందన్నారు.

శ్రీ సంజీవరెడ్డి ప్రసంగం

శ్రీ సంజీవరెడ్డి తన అధ్యక్షోపన్యాసంలో ఇలా అన్నారు:

"నాలుగేండ్ల తరువాతనే ఇక్కడ స్థాపన కానున్నది. ఇందుకై 800 ఎకరాలు ఉచితంగా ఇవ్వాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఇది పెళ్ళికొడుకు తండ్రికోరే వరకట్నాలలా వుంది. నిజంగా కేంద్ర ప్రభుత్వ ప్రవర్తన పెళ్ళిలో వరుని తండ్రి అనుసరించే వైఖరిని తలపింపచేస్తున్నది. ఉచితంగా ఏ రాష్ట్రం స్థలం ఇస్తుందో అక్కడ ఫ్యాక్టరీలను స్థాపిస్తానని కేంద్రం రాష్ట్రాలమధ్య పోటీ పెట్టడం తగదు. రాష్ట్రాలమధ్య అనారోగ్యకరమైన స్పర్థలకు అది దారి తీస్తుంది.

అయినప్పటికీ ఫ్యాక్టరీకి కావలసిన స్థలం ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం అంగీకరించింది. ఫ్యాక్టరీ నిర్మాణం త్వరలో పూర్తి కావడానికి అవసరమయిన సౌకర్యాలన్నీ ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా వుంది.

ఈ స్థలంలోనే పాటు ఫ్యాక్టరీలో ఉత్పత్తయ్యే విషపూరిత పదార్థాల నిర్మూలనకు ఆంధ్రప్రభుత్వం రు. 40 లక్షలు ఖర్చుచేయాలని కూడా కేంద్రం కోరింది. కాని రివైజ్డు అంచనాలలో యీ మొత్తం రు. 20 లక్షలకు తగ్గినందుకు సంతోషం.

ఆంధ్ర కెప్పుడూ మొండిచెయ్యే

నాకా డీసెల్ ఇంజన్ ఫ్యాక్టరీని విశాఖపట్నంలో స్థాపించాలని మొదట నిర్ణయించి ఇప్పుడు దాన్ని మద్రాసులో స్థాపించాలని నిర్ధారణ చేశారు. ఈ విషయమై నేను ఫిర్యాదు చేయడంలేదు. ఇందుకుఆంధ్రప్రజలకు, ఆంధ్రప్రభుత్వానికి చాలా ఆశాభంగం కలిగిందనిమాత్రమే చెప్పుకున్నాను.

ఎన్నడూగాని పరిశ్రమల విషయంలో దక్షిణాదిన మధ్యలోవున్న ఆంధ్ర కెప్పుడు ఆశాభంగమే కలుగుతూవుంది. దక్షిణాదికి కేటాయించిన రాష్ట్రాలు అటు మద్రాసులోనో, లేక ఇటు మైసూరులోనో స్థాపిస్తున్నారు. నిజానికి, ఉపాధ్యాయ ప్రతినిధులు ఉమ్మడిగా పనిచేసుకుంటంతోబాటు ఉపాధ్యాయ సంఘాన్ని పటిష్ఠపరుచుకోవాలన్నారు.

స్టాఫ్ కౌన్సిల్సు సలహా సంఘాలుగానే ఉన్నాయనీ, అని చేసిన నిర్ణయాలు అమలు జరిగేటట్లు ఉండాలన్నారు. సెకండరీగ్రేడు ఉపాధ్యాయులకుకూడా సెలక్షన్ గ్రేడు ఉండాలన్నారు.

శ్రీ హార్నాచారిగారు ప్రసంగిస్తూ, ప్రభుత్వ నాయకులు అంతా తమకు తెలుసునే భావంతో ఉన్నారనీ, దాన్ని పోగొట్టాలనీ చెప్పారు.

ఉపాధ్యాయులు ఉపేక్ష వహించటంగానీ, భయపడటంగానీ మానుకోవాలనీ, నిర్భీతిగా మాట్లాడవలసిరాలనీ, ఆంధ్రదేశానికి వీర్తకి ఉపాధ్యాయ సంఘం ఏర్పాటు కొని బలపర్చుకోవాలనీ చెప్పారు.

ఉపాధ్యాయులు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు.

పి. శ్రీరామమూర్తిగారు ప్రసంగిస్తూ, ఉపాధ్యాయులోకం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వివరించారు.

విద్యా విధానంలో తీసుకురావల్సిన మార్పుల గురించి, నాగార్జున సాగర్ విశ్వవిద్యాలయం అవశ్యకతను గురించి చెప్పారు.

కట్టా ప్రభాకరుకి ఉపాధ్యాయ సంఘం తరఫునకూడా విడ్కోలు సమర్పించారు.

సన్మాన సంఘ కార్యదర్శి శ్రీ యస్. వెంకటాచార్యగారు వందన సమర్పణ చేశారు. (వి. వి)

బిజూరీలో కొత్తబొగ్గు గనులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

బిజూరీవద్ద క్రొత్త బొగ్గుగనులను ప్రారంభించాలని జాతీయబొగ్గు అభివృద్ధి కార్పొరేషనువారు నిర్ణయించారు. బిజూరీ, మధ్యప్రదేశ్‌లోని సాహడోల్ జిల్లాలో వున్నది.

ఈ బొగ్గునకి రెండుకోట్ల రూపాయలు ఖర్చుకావలవు.

ఇందుకుగాను సంవత్సరానికి 94 శాతం లాభం రాగలదని 1120 మందికి ఉద్యోగావకాశాలు వున్నవని తెలుస్తుంది.

భారత పారిశ్రామికాభివృద్ధిలో యింజనీరింగ్ సంస్థల పాత్ర

పూనా, సెప్టెంబరు 9

భారత దేశం నేడొక నూతన యుగంలో అడుగిడుతోందని, ఇది సంప్రదాయక ఆర్థిక వ్యవస్థనుండి పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థకూ, మధ్యయుగ బంధాల నుండి ఆధునిక భావాల యుగంలో అడుగు పెడుతోందనీ, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడ అన్నారు.

సానిక యింజనీరింగ్ పరిశ్రమ ఒకటి తయారుచేసిన భారీ దుర్గల షేపింగ్ మెషీన్‌ను ఇంగ్లండ్‌కు ఎగుమతి చేస్తున్న సందర్భంలో ఏర్పాటైన ఉత్సవాన్ని ప్రారంభిస్తూ మంత్రి పైవిధంగా చెప్పారు.

పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమంలో ఆనేక యింజనీరింగ్ సంస్థలు గర్వించదగ్గ పాత్ర వహిస్తున్నందుకు మంత్రి సంతోషం వెలిబుచ్చారు.

ఇంగ్లండుకు ఎగుమతి చేయబడుతున్న ఈ కొత్త వస్తువు మన ఎగుమతి వ్యాపార కార్యక్రమంలో భారత దేశ పురోగతికి చిహ్నమని మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

"మనం ఆధునిక సాంకేతిక పద్ధతుల్ని, ఇతర మెళకువల్ని నేర్చుకోవడమే గాకుండా త్వరితగతిని పారిశ్రామికాభివృద్ధి సాధించేందుకుఇతర దేశాలతో సహకరించి పనిచేయడం అవసరం. ఈ మార్గంలో మన కార్మికులు, ఇంజనీర్లు, నిపుణులు కృషి చేస్తున్నందుకు సంతోషంగా వుంది.

ఇక్కడ ఏటా రు. 9 కోట్ల రూపాయల మందులు తయారవుతాయి. ఏటా ఉత్పత్తిభాగాలు రు. 7½ కోట్లు. నేడు శంకుస్థాపన చేసిన సిబ్బంది భవనానికి రు. 14లక్షల వ్యయమవుతుంది. మందుల నిల్వకు కట్టే భవనానికి 12 లక్షలు వ్యయమవుతుంది.

సిబ్బందికి అవసరమయిన ఇళ్లు అసుపత్రి మొదలగువాటి నిర్మాణానికి రు. 3½ కోట్లవుతుంది. ఫ్యాక్టరీలో రెండువేల మంది సాంకేతిక నిపుణులు పని చేస్తారు.

అనుబంధ పరిశ్రమ స్థాపనకు తోడ్పడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని శ్రీ నుకుల్ సూచించారు

ఫార్మాకెమికల్స్ అధికారి శ్రీ కె. వి. శ్రీనివాసన్‌గారు ఫార్మాకెమికల్స్ అభివృద్ధిని గురించి మాట్లాడుతూ ఇలా అన్నారు:

హైదరాబాద్‌లో ఏర్పరచుకున్న మందుల ఫ్యాక్టరీ, దేశంలోని ముఖ్యమయిన మందుల ఫ్యాక్టరీగా తయారవుతుంది. నేడిన మందులను 851 టన్నుల మేరకు ఉత్పత్తిచేసే శక్తి ఈ ఫ్యాక్టరీకి వుంటుంది. మందుల తయారీకి అవసరమయిన మందులు 4569 టన్నుల మేరకు ఉత్పత్తి చేయబడతాయి. ఈ ఫ్యాక్టరీలో 120 రకాల నుండి పదార్థాలు సంవత్సరానికి 80 వేల టన్నులు తినిమాయ మవుతాయి.

రాష్ట్ర ప్రభుత్వం 700 యకరాల భూమిని ఈ ఫ్యాక్టరీకి ఉచితంగా ఇచ్చింది.

ఈ ఫ్యాక్టరీకి పరిపాలనా నిర్వాహక కార్యాలయానికి కావలసిన భవన నిర్మాణంపై వెంట నే పనిప్రారంభిమవుతుంది ఇందుకు పద్నాలుగు లక్షల, డెబ్బయి విసువేల రూపాయలు ఖర్చవుతాయి. ఈ ఉత్పత్తి జరిగిన వెంటనే భూమిని చదునుచేసే కార్యక్రమాలను ప్రారంభిమతారు.

ఈ ఫ్యాక్టరీలో అధునాతనమయిన ఎక

18 ఏళ్ళవారికి వోటు హక్కు ఇవ్వాలి

యువజన నాయకుని డిమాండ్

ఎర్నాకులం, సెప్టెంబరు 10

18 ఏళ్ళువచ్చే పౌరులందరికీ వోటు హక్కు ఉండాలని, అందుకోసం ఎన్నికల చట్టాలను మార్చాలని అఖిల భారత సమాజవాదీ యువక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ లోహియా మోహన నిగామ్ డిమాండ్ చేశారు.

ఎర్నాకులం జిల్లా సమాజ వాదీ యువక సంఘపు ప్రారంభోత్సవం జరుపుతూ దేశనాయకులే బుద్ధిపూర్వకంగా యువజనులను అసమర్థులనుచేస్తున్నారని అన్నారు. అంతేగ యువజనులు ముందుకువచ్చి దేశనాయకత్వాన్ని స్వీకరించాలని అన్నారు. ప్రస్తుత విద్యావిధానంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొని రావలసి ఉన్నదని శ్రీ నిగామ్ అన్నారు.

వేలంప్రకటన

మహారాజశ్రీ విజయవాడ డివిజను వారి కోర్టులో:-

A/2 O. S. 79/57 E. P. 438/61

అమీనా ఖాతూన్ బీ సాహెబా D. H. R. (వాది)

AND

మహిబూబీ సాహెబా And other J. D. R. S. (ప్రతివాదులు)

వాది యీ ప్రతివాదులపై పొందిన యీ నెంబరు డిక్రీబాకీ వసూలు చేసుకొనుటకు 2వ ప్రతివాది తాలూకు యీ దిగువ పెర్కొన్నవి దాఖలా స్థిరాస్తిని, పై కోర్టు వారి వేలము 17-9-'62 తేదీ ఉదయం 10 గంటలు లగాయతు బహిరంగముగా వేలము వేయబడును. గాన కావలసిన వారు హాజరయి వేలంపాట పాడుకోవచ్చును.

పెర్కొన్నవి:

క్రిస్టా డివిజను విజయవాడ సబ్ రిజిస్టారు వారి యిలాకా విజయవాడ టవున్ ఇంచి పేటలోని, యీ నెంబరు డిక్రీ బాకీ క్రింద వేలం కావలసిన ఆస్తి వివరం:

విజయవాడ యించిపేట రెవిన్యూ వార్డు 8. బ్లాకు నెం. 7. N. T. S. No. 368. అసెస్మెంటు నెం. 9640 Door No. 14/34 New Door No. 15-17-599 గల నివేశ్య స్థలం యింటికి హద్దులు:

తూర్పు: శిలార్ ఎయిల్లు గోడ్డు.

దక్షిణం: షేక్ హుసేన్ సాహెబ్ భార్య మహబూబ్ బి సాహెబా క. 11లు.

పడమర: మునిసిపల్ రోడ్డు క. 7లు

ఉత్తరం: సర్వరు సాహెబ్ ఇల్లు క. 11 లు.

ఈ హద్దుల మధ్య నమయిన చతురపు కడములు 60½ నివేశ్య స్థలమున్నూ, యింటిలో వున్న పెంకుటి పరిపు ఇంటిపై తాటాకు కప్పుల ఇల్లున్నూ, సదరు ఇంటికి సంబంధించిన తిన్నెలు, దర్వాజాలు, కిటికీలు, సదరు స్థలముకు చుట్టూవున్న రాతిప్రహరీగోడలు సహా-

NB:- మునిసిపల్ Tax Rs 26-60 N. p. లుకు లోబడి వేలం కావలెను.

Up Set Price Rs. 1000.00.

ఎ. యస్. రామారావు, డిక్రీ హోల్డరు తరుపున అప్లికెంటు.

భూమిలేని రైతులకు భూముల పంపిణీ

ఎన్నికలైన తర్వాత తక్షణ కర్తవ్యమని ఆల్జీరియా నాయకుని ప్రకటన

ఆల్జీర్స్, సెప్టెంబరు 9

భూమిలేని పేద రైతులకు భూమి పంచడం ఎన్నికలైన వెంటనే చేపట్టవలసిన కర్తవ్యమని ఆల్జీరియా ఉపప్రధాని, పోలిటికల్ బ్యూరో నాయకుడు అయిన బెన్ బెల్లా సెంటరాత్రి ఇక్కడ అన్నారు.

లిబరేషన్ ఫ్రంట్ వాలంటీర్లు తెలియవుకున్న 26 వేల మంది ప్రజలతో పొలిటికల్ బ్యూరో సభ్యులతో నాయకుడు అయిన బెన్ బెల్లా అన్నారు.

"ఎన్నికలైన వెంటనే సాధ్యమైనంతత్వరలో భూ సంస్కరణలు అమలు జరపడం మన కర్తవ్యం. భూమి లేని పేద రైతులకు భూమిని పంచేందుకు ఒక పథకాన్ని కూడా తయారుచేసి ఉంచాము.

"పెంచిన పారిశ్రామిక వేతనాలు మానివేసిన పరిశ్రమలను ఆ తర్వాత తిరిగి తెరుస్తాము కొత్త పరిశ్రమలను కూడ స్థాపిస్తాము. ఆ విధంగా నిరుద్యోగ సమస్యను గూడ పరిష్కరిస్తాము.

1951లో మనం విద్యవ్యాప్తి ప్రారంభించాము. అంతకుముందు, ఆ తర్వాత ప్రజల కిచ్చిన హామీలన్నింటినీ తాము అమలు జరుపుతామని అల్లా యెరుగు రాజకీయమ్యూరోలో ప్రమాణం చేస్తున్నది" అని బెన్ బెల్లా అన్నారు.

ఆల్జీరియా జాతీయ శాసనసభకు ఈ నెల 20వ తేదీన ఎన్నికలు జరుగుతాయని నిన్న అధికార ప్రకటన వచ్చిన సంగతి పాఠకులకు తెలిసిందే.

విద్యార్థి ఫెడరేషన్

22-23 తేదీలలో హైద్రాబాదులో కార్యవర్గ సమావేశం

హైద్రాబాదు, సెప్టెంబరు 9

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ పి. నాగేశ్వరరావు గారు ఈరోజింది ప్రకటన చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం ఈ నెల 22-23వ తేదీలలో హైద్రాబాదులో, హిమాయత్ నగర్ కాలేజీలో జరుగుతుంది.

22 వ తేదీ సాయంత్రం పరిగ్గా మూడు గంటలకు సమావేశం ప్రారంభమవుతుంది. సభ్యులంతా తప్పక హాజరు కావాలి.

ఎజెండా:

1. కాలేజీ ఎన్నికల సమీక్ష.
2. నిర్మాణ విషయాలు.
3. ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ నడతోత్సవ మహాసభ.
4. అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ మహాసభ.
5. హేల్సింకీలో జరిగిన 8 వ ప్రపంచ యువజనోత్సవాలపై నివేదిక.

మహారాష్ట్ర గవర్నరు డాక్టర్ డి. సుబ్బరాయన్ మద్రాసు వచ్చిన తర్వాత కొద్దిగా అస్వస్థులైనందున పూర్తి విశ్రాంతి తీసుకొంటున్నారు.

సీలేరు ఒప్పందంపై శ్రీ వావిలాల వ్యాఖ్య

హైద్రాబాదు, సెప్టెంబరు 8

ఆంధ్రప్రదేశ్ శాసన సభలోని స్వతంత్ర సభ్యులయిన శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు, ఎగువ సీలేరు ప్రాజెక్టుపై ఆంధ్ర - ఒరిస్సా ముఖ్యమంత్రుల మధ్య ఈ మధ్య జరిగిన ఒప్పందాన్ని గురించి ఇలా అన్నారు.

"ఆంధ్ర నాయకులు ఎగువ సీలేరుపై జరిగిన ఒప్పందాన్ని గురించి చాలా ఆనందం పొందుతున్నట్లున్నారు. కాని, ఇది ఒరిస్సా ప్రభుత్వానికే ఒక విశేషమని ఒరిస్సా ముఖ్యమంత్రి మొన్న ఒరిస్సా శాసన సభలో అన్నారు. నిజానికి ఇదే వాస్తవం. మంత్రులకాయలు పోగొట్టుకొని తోకలు సంపాదించుకున్నాము. గుంటూరువద్ద ఆనకట్ట నిర్మాణానికాలాన్ని మనం పోగొట్టుకున్నాము. బలిమేలవద్ద ఆనకట్ట నిర్మాణాన్ని ఒరిస్సా వారు సాధించుకున్నారు. ముఖ్యమంత్రులుమధ్య జరిగిన ఒప్పందంలో బలిమేలవద్ద ప్రాజెక్టు నిర్మాణం ఎప్పుడు జరుగుతుందో చెప్పలేదు. గుంటూరువద్ద నిర్మాణమయితే నిర్మాణ మయ్యే ఆనకట్టలవలన బలిమేల ప్రయోజనాలపై ప్రభావము వుంటుంది. కాబట్టి గుంటూరు మళ్ళింపు ఆనకట్ట పని ప్రతిపాదనను ఒరిస్సా ప్రభుత్వపు అనుపాత్రులకు లోబడి జరగాలని వుంటుంది. సీలేరు ప్రాజెక్టు పని ప్రారంభించడానికి మరొకవ్యక్తి అడ్డగించవలసిన అవసరముండదని నేననుకుంటున్నాను.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

ప్రత్యేక కమిటీల పరిశీలనాంశాలపై ప్రభుత్వ సలహా

హైద్రాబాద్, సెప్టెంబరు 8

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కమిటీ చేసిన సూచనల ప్రకారం హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వారి ప్రత్యేక కమిటీల పరిశీలనాంశాలను పునః పరిశీలించవలసిందిగా ప్రభుత్వం సలహా యిచ్చింది. ఇందువలన ఒక ప్రత్యేక కమిటీ పరిశీలనాంశాలు, మరొక కమిటీ పరిశీలనాంశాలతో తేడారాకుండా వుంచేందుకు ఈ సూచనలు చేయబడ్డాయి.

సమాజాభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల నిరుత్సాహం

రాష్ట్ర ప్రణాళికా మంత్రి శ్రీ చెన్నారెడ్డిగారి ఒప్పుకోలు

హైద్రాబాద్, సెప్టెంబరు 10

సమాజ అభివృద్ధి కార్యక్రమాలు యెడల గ్రామస్థులు మొదట్లో ప్రదర్శించినంతటి వుత్సాహాన్ని ఇప్పుడు ప్రదర్శించడంలేదని ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా శాఖామంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారు పేర్కొన్నారు. అఖిలభారత రేడియో గ్రామస్థుల కార్యక్రమాల శిక్షణ తరగతులకు ఆయన ప్రారంభోత్సవం చేస్తూ పూర్వంలాగా ఇప్పుడు గ్రామస్థులు సమాజాభివృద్ధి కార్యక్రమాలకు డబ్బు చెల్లించడం లేదని అన్నారు. భారతి సేవక్ సమాజంవారు యువక శిక్షణ ప్రజలలో ఉత్సాహాన్ని రేకెత్తించలేక పోతున్నాయని ఆయన తెలియజేశారు.

గ్రామస్థులలో ఉత్సాహం తగ్గిపోవడానికి కారణం వారు ప్రణాళిక విజయం పట్ల సంతృప్తి పడకపోవడమేనని ఆయన వివరించారు వివిధ రాష్ట్రాలలో జరుగుతున్న చెప్పెపెద్ద ప్రాజెక్టులు, పరిశ్రమలు వారికి ఉత్సాహాన్ని రగలకపోయున్నాయి. తమ గ్రామాలకు కావలసిన సరోత్తులు, ఆస్పత్రులు పాఠశాలలనే గ్రామస్థులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఈ సమస్యలను పరిష్కరించినంతే కాలయ గ్రామస్థులు మరొక సమస్యపట్ల ఉత్సాహం చూపించరు. కాబట్టి రేడియో గ్రామస్థుల కార్యక్రమాలలో ప్రభుత్వాలు ఎక్కువ కార్యక్రమాలు ఇవ్వాలి ప్రణాళికను వివరించవలసి వుంటుంది.

దేశంలో పెద్ద ఉక్కు పరిశ్రమల నిర్మాణాన్ని గురించి, పెద్ద నీటిపారుదల పథకాల నిర్మాణాన్ని గురించి, గ్రామస్థులు అంతగా ఆసక్తి చూపించడంలేదు. గ్రామస్థులు ఇవి తమ జీవితాలపై ప్రభావం చూపుతాయని అనుకోవడంలేదు. అని శ్రీ చెన్నారెడ్డి గారు అన్నారు.

ప్రణాళికా పథకాలవలన సామాన్య పేదవారిజీవితాలలో వచ్చిన మార్పులను ఉత్సాహపరచడం చూస్తున్నాము.

నెహ్రూకోసం రోజుకు రు.26000 ప్రభుత్వ ఖర్చు

లోహియా ఆరోపణ

లండన్, సెప్టెంబరు 9

శ్రీ నెహ్రూకోసం రోజుకు 26 వేల రూపాయలు ఖర్చు అవుతోందన్న భారత సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామ మనోహర్ లోహియా ఆరోపణ చాలా విచిత్రమైనదని ప్రధాని నెహ్రూ వేడెక్కడ వర్ణించారు.

"సండే టెలిగ్రాఫ్" పత్రికకిచ్చిన ఇంటర్వ్యూలో డాక్టర్ లోహియా పై విధంగా ఆరోపించారు. ఈ వార్తను ఆ పత్రిక ఇటీ ఈరోజు సంచికలో ప్రముఖంగా ప్రకటించింది.

ఈ విషయమై భారత పార్లమెంటులో తమ పార్టీ ప్రస్తావించడానికి చాల కాలంగా ప్రయత్నిస్తూ వచ్చిందనీ, కాని ఇందుకు తమకు అవకాశం యివ్వరాదని అసమ్మతిగా సభలో కొన్ని సంఘటనలు సృష్టించడానికి తప్పలేదని, అందువల్ల చెడువాతని చేసుపెట్టి, బలవంతంగా పార్లమెంటు నుండి బయటికి గెంటవలసిరావడం జరిగిందని శ్రీ లోహియా ఇంటర్వ్యూలో తెల్పారు.

శ్రీ లోహియా ఇంటర్వ్యూలో వెలిబుచ్చిన అభిప్రాయాల్ని గూర్చి ఇక్కడ భారత పార్లమెంటు సంఘ సమావేశంలో ప్రధాని నెహ్రూను ప్రశ్నించగా, శ్రీ లోహియా ఆరోపణ కొట్టిపడేయవలసిందేనన్నారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి మాసంలో జనరల్ ఎన్నికల్లో తమకు స్వతంత్రంగా శ్రీ లోహియా పోటీచేసినప్పటికీనూ ఆయన ఇదే విధంగా తనపై ఆరోపణ చేశారని శ్రీ నెహ్రూ అన్నారు.

1961-62లో పారిశ్రామికోత్పత్తి రేటు సగానికి పైగా తగ్గుదల

వ్యవసాయోత్పత్తిలో ఇంకా రెండో ప్రణాళికా లక్ష్యాలకే చేరుకోలేదని రిజర్వుబ్యాంకు రిపోర్టు

బొంబాయి, సెప్టెంబరు 9

భారత ఆర్థికవ్యవస్థలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధిరేటు 1961-62 లో తగ్గిందని రిజర్వుబ్యాంకు నేడిక్కడ ప్రకటించింది

అభివృద్ధి పెరుగుదల రేటు లగ్గిపోవడం దేశంలో పల్లపు-డిమాండు లు దాదాపు సమానంగా ఉన్నాయని ప్రకటన తెలియజేసింది. అయితే దేశీ వ్యాపారంలో లోటు వచ్చిందనికూడ ప్రకటనలో ఉన్నది.

అభివృద్ధి రేటు తగ్గడానికి కొంతవరకు ప్రకృతి వైపరీత్యాలు, మరికొంతవరకు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ఉన్నవన్నమధ్యే ఇబ్బందులు కారణమని రిజర్వుబ్యాంకు తెలియపరచింది.

1960 - 61 లో జాతీయోదాయం 7.1 శాతం పెరిగితే, 1961-62 లో కేవలం మూడుశాతం మాత్రమే పెరిగిందని ప్రకటన చెప్పింది. రెండవ ప్రణాళికా కాలంలో జాతీయ దాయం సగటు అభివృద్ధి రేటు 4 శాతం అని కూడ పేర్కొన్నది.

అంతకుపూర్వం మూడు సంవత్సరాలలోనూ పారిశ్రామికోత్పత్తి పెరుగుతూనే ఉన్నదని, అయితే 1961 - 62లో మాత్రం 3.1 శాతం తగ్గినదని బ్యాంకు తెలియజేసింది.

విదేశీ వ్యాపారంలో లోటు

రిపోర్టులో ఇంకా ఈ దిగువ అంశాలు ఉన్నాయి.

ఎగుమతులు చెప్పుకోదగినంత కాకపోయినా కొద్దిగా ఫరవాలేదని పించాయి. ఏమైనా మొత్తం మీద విదేశీవ్యాపారంలో లోటు మరింత అయింది. రిజర్వుబ్యాంకువద్ద నున్న విదేశ మారకద్రవ్య నిల్వలు 100 కోట్ల రూపాయలకు పడిపోయాయి.

జాతీయోదాయం తగిపోవడానికి ముఖ్యంగా వ్యవసాయోత్పత్తి తగ్గడమే. అంతకు ముందు సంవత్సరం ఉత్పత్తి బాగా కాలంలో జాతీయ దాయం పెరిగింది కాని, ఈ సంవత్సరం వ్యవసాయం ఆటుకు గురైంది. వ్యవసాయోత్పత్తి ఆటు, పోటులకు గురౌతున్నది. 1960-61 లో వ్యవసాయోత్పత్తి 8.1 శాతం పెరిగితే 1961-62 లో 1.6 శాతం మాత్రమే పెరిగింది.

1960-61 లో వ్యవసాయోత్పత్తి 8 కోట్ల 10 లక్షల టన్నులైతే 1961 - 62 లో అంతకుముందు పెరగలేదు. రెండవ ప్రణాళిక నిర్దేశించిన లక్ష్యం కంటేకూడ 1.6 శాతం తగ్గింది.

జనపనార ఉత్పత్తి బాగా పెరిగింది. నూనె విత్తనాల పెరుగుదల ఫరవాలేదు. అయితే పత్తి, చెరకు ఉత్పత్తి బాగా పడిపోయింది.

వరిపంట భూములను, జనపనారకు మారడంవల్ల ఆహార ధాన్యాలఉత్పత్తి పెరగలేదు.

పారిశ్రామికోత్పత్తి తగ్గుదల

పారిశ్రామికోత్పత్తి పెరుగుదల కూడ బాగా పడిపోయింది. 1960 - 61 లో పారిశ్రామికోత్పత్తి పెరుగుదల రేటు 11.1 శాతం కాగా, 1961-62లో 4.6 శాతం మాత్రమే. రెండో ప్రణాళికా కాలంలో సగటు పెరుగుదల రేటు 8 శాతం. దేశీయ ముడి సరుకుల సప్లయి కొరత, విద్యుచ్ఛక్తి, రవాణా వంటి రంగాల్లో వచ్చిన ఇబ్బందులు పారిశ్రామికోత్పత్తి రేటు పడిపోవడానికి కారణాలు."

అయితే ఆయన యాత్రా ప్రభావం ప్రభుత్వాలపై పెద్దగా లేకపోవచ్చు.

రాజాజీ విదేశ పర్యటన: అణ్వస్త్ర వ్యతిరేక సదస్సు ఒకటి కాన్బెరా సాలు క్రింద ఢిల్లీలో జరిగింది. అణ్వస్త్రాలుగల రాజ్యాలకు ప్రతినిధి వర్గాలను పంపించాలని ఆ సదస్సులో నిర్ణయించారు. మొట్టమొదటలో రాజాజీ దీని విషయంలో అంత శ్రద్ధ వహించలేదు. ఏమైనప్పటికీ ప్రతినిధి వర్గాన్ని పంపించడం అవసరమని గాంధీ శాంతి సంఘం నిర్ణయించింది. రెండు ప్రతినిధి వర్గాలు వెడుతున్నాయి. శ్రీ యు. యన్. ఢేబర్, శ్రీ జి. రామచంద్రన్ మాస్టారు వెడుతున్నారు (శ్రీ ఆర్. ఆర్. దివాకర్, శ్రీ సి. రాజగోపాలాచారి, బి. శివరావు గార్లు వాషింగ్టన్, లండన్, పారిస్ లకు వెడుతారు.

రాజాజీ, ఆయన బృందం ఎప్పుడు వెళ్ళేదీ యింకా నిర్ణయం కాలేదు. కెన్నెడీతో ఆయన కలుసుకొనే తేదీలను గురించి అమెరికా రాయబార కార్యాలయంతో సంప్రతింపులుజరుగుతున్నాయి. అయితే సెప్టెంబరు మూడోవారంలో ప్రతినిధివర్గం అమెరికాలోవుండాలని అనుకొంటున్నది. అయితే ఆయన యాత్రా ప్రభావం ప్రభుత్వాలపై పెద్దగా లేకపోవచ్చు.

రాజాజీ విదేశ పర్యటన: అణ్వస్త్ర వ్యతిరేక సదస్సు ఒకటి కాన్బెరా మాసాల క్రిందట